

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 20 ఆగష్టు, 2025 | 16 పేజీలు


వార్త అక్షర సత్యాలు

# శ్రీనివాస గోవిందా... గోవిందా..!?

ఆలయ 'కీలక' ఉద్యోగి బదిలీ..

ఫలించిన 'ప్రభాతవార్త' వరుస కథనాలు..

కాళేశ్వరంలో హర్షం వ్యక్తం చేస్తున్న వైనం..!




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో 'కీలక' ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్ దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు బదిలీ వేటు వేశారు. డిప్యూటేషన్‌పై మంచిర్యాల జిల్లా గూడెం సత్యనారాయణ స్వామి ఆలయానికి బదిలీ అయ్యారు. కాగా అక్కడే సీనీయర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె.చంద్రశేఖర్‌ను కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు.

కాళేశ్వరం, ఆగష్టు 19, ప్రభాతవార్త

2వ పేజీలో...



# సంక్షేమ, సేవ.. సైన్సు లక్ష్యం కావాలి

2వ పేజీలో...

### విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి

### అంగరంగ వైభవంగా, అట్టహాసంగా తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ 2025 ప్రారంభం

**హన్మకొండ, ఎడ్యుకేషన్ ప్రభాతవార్త :** విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో సోమవారం అంగరంగ వైభవంగా, అట్టహాసంగా తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ 2025 ప్రారంభించారు. ఆగష్టు 19 నుంచి 21 కాకతీయ విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు గుర్తుగా కాకతీయ విశ్వవిద్యాలయం, తెలంగాణ అకాడమీ అఫ్ సైన్సెస్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, తెలంగాణా సైన్సు కాంగ్రెస్ - 2025 చైర్మన్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ, సేవ" సైన్సు లక్ష్యం కావాలని యువత ఆ దీశాగా అడుగువేయాలి అని వివరించారు. క్వాంటం ఫిజిక్స్, ఎన్విరాన్మెంట్, ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ నూతన శాస్త్ర, సాంకేతిక రంగాలలో అడుగిడుతున్నాం, వికసిత్ భారత్ 2047 దీశగా, తెలంగాణా రైజింగ్ దీశాగా కదులుతున్నాం అన్నారు, విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీ కలయిక అవసరం అన్నారు,

# మైక్రో పడగ..!



పల్లెల్లో పుంజుకుంటున్న మైక్రోఫైనాన్స్ దందా

2వ పేజీలో...

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



2వ పేజీలో...

**ధర్మసాగర్ ఆగస్టు 19 (ప్రభాతవార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్యసేవల నిమిత్తం ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది వస్తుంటారని అడిగి తెలుసుకుని ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.

# సంక్షేమ, సేవ.. సైన్స్ లక్ష్యం కావాలి

## విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి

## అంగరంగ వైభవంగా, అట్టహాసంగా తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ 2025 ప్రారంభం

**హన్మకొండ, ఎడ్యుకేషన్ ప్రభాతవార్త :** విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో సోమవారం అంగరంగ వైభవంగా, అట్టహాసంగా తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ 2025 ప్రారంభించారు. ఆగష్టు 19 నుంచి 21 కాకతీయ విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబ్లి ఉత్సవాలకు గుర్తుగా కాకతీయ విశ్వవిద్యాలయం, తెలంగాణ అకాడమీ అఫ్ సైన్సెస్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, తెలంగాణా సైన్సు కాంగ్రెస్ - 2025 చైర్మన్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ, సేవ" సైన్సు లక్ష్యం కావాలని యువత ఆ దీశాగా అడుగువేయాలి అని వివరించారు. క్వాంటం ఫిజిక్స్, ఎన్విరాన్మెంట్, ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ నూతన శాస్త్ర, సాంకేతిక రంగాలలో అడుగిడుతున్నాం, వికసిత్ భారత్ 2047 దీశగా, తెలంగాణా రైజింగ్ దీశాగా కదులుతున్నాం అన్నారు, విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీ కలయిక అవసరం అన్నారు, గౌరవ అతిధులు గా హాజరైన తెలంగాణా కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ యువత నైపుణ్యం ద్వారా సాధికరంతా సాదిస్తారని, మల్టీ డిసిప్లైన్ అప్రోచ్ అనేది నేటి ప్రత్యేకత అన్నారు, భారతీయ యువత విద్య, వైజ్ఞానిక పరంగా ప్రపంచానికి పోటి ఇస్తుంది అన్నారు, సైన్సు అనేది ఒక క్రమబద్దమైన అధ్యయనం, టెక్నాలజీ తో అప్లికేషను తద్వార రుపాంతికరణ అన్నారు, నాగరికత మొదటి నుంచి తరం తరం లో గొప్ప మార్పులు, వివిధ శతబద్దలలో ఎన్నో రకాల మార్పులు వచ్చాయి అన్నారు, 17 వ, 18 వ, 19 వ శతాబ్దల లో వచ్చిన మార్పులు 20 వ శాతబ్దం లో డిజిటల్ విప్లవం లో ఉన్నాము అన్నారు, దేశ యువ జనభా 60 శాతం మన గర్వకారణం అన్నారు, తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సు అద్యక్షులు ఆచార్య్య. మోహనరావు మాట్లాడుతూ సామజిక పరివర్తనకు సైన్సు ఒక సాధనం అన్నారు, భారతదేశం సైన్సు కు కట్టుబడి ఉంది అని అన్నారు, స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జీవన ప్రమాణం, అక్షరాస్యత పెరిగింది అన్నారు, విద్యార్థులు క్రిటికల్ థింకింగ్ నైపుణ్యం కలిగి ఉండాలి అన్నారు, మన రక్షణ వ్యవస్థ చాల బలియమైనది అని ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచానికి తెలిసింది అన్నారు, కోవిడ్ తో మన శాస్త్ర పరిజ్ఞానం ను ప్రపంచం ముందు ఉంచి ప్రపంచానికి తలమానికం అయ్యింది అన్నారు, తెలంగాణా అకాడమి అఫ్ సైన్సు ఆవిర్భావం, ఆంధ్రప్రదేశ్ అకాడమీ అఫ్ సైన్సు నుంచి వచ్చింది అని గొప్ప గొప్ప వ్యక్తులు దీని సారధ్యం వహించారు అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయం 50 సంవత్సరాలలో అడిగిదితుంది అని చాల గొప్ప గొప్ప వ్యక్తులు ను ఈ యూనివర్సిటీ అందించింది, ఆర్థిక సంస్కరణల పితామహుడు పి.వి.నరసింహ రావు పూర్వ విద్యార్థి అని గుర్తు చేసారు, తాను కుడా ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అని గుర్తు చేసారు, ముఖ్య అతిది డి.ఆర్.డి.ఓ పూర్వపు చైర్మన్, భారత ప్రభుత్వ మినిస్ట్రీ అఫ్ దిఫ్ఫెన్సు సైంటిఫిక్ అడ్వైసర్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ"ఇన్నోవేటివ్ స్కిల్స్ ఫర్ ఎంపవర్మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ట్రాన్స్ఫర్మింగ్ యంగ్ ఇండియా" థీమ్ తో సైన్స్ కాంగ్రెస్ నిర్వహించడం అభినందనీయం. ఎక్కువ మంది విద్యార్థులు, యువత ఆవిష్కరణలు భారత్ దేశానికి ఆదర్శం. 4.34 కోట్ల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సంఖ్య కొన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ అన్నారు, భారతీయ యువత ఎక్కువ మంది ప్రపంచం వ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు అన్నారు, వేల ఇంజనీరింగ్ విద్యాసంస్థలు రాష్ట్రంలో ఉన్నాయి. 1.5 మిలియన్ మంది దేశం నుండి ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారు. 90 శాతం మంది ఉద్యోగాలు పొందుతున్నారు, 2016 లో కేవలం 458 స్టార్ట్ అప్స్ ఉన్నాయి. ప్రస్తుతం 1.75 మిలియన్ స్టార్ట్ అప్స్ వచాయి. ఆవిష్కరణలు ప్రస్తుత స్థితిని మారూస్తున్నాయి ఇది విప్లవాత్మక మార్పు అన్నారు, గ్రామీణ నేపథ్యం, కుటుంబ నేపధ్యం అనేది ముఖ్యం కాదు ఆలోచన సరళి ముఖ్యం అన్నారు, యువత మైండ్ సెట్ ప్రస్తుతం మారాల్సిన అవసరం ఉంది. నా ఆవిష్కరణ ఈ దేశానికి ఉపయోగపడేలా వుండాలి అనే మైండ్ సెట్ రావాలి అన్నారు, ప్రపంచ సాంకేతికతో పోటీ పడే మనస్తత్వం, ఆవిష్కరణలో కొత్తదనం, ఏ.ఐ. ఏం.ఎల్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటం టెక్నాలజీ లాంటి ఏరియాలు అధ్యయనం, పరిశోధనకు యువతలో రావాలి అన్నారు, ప్రపంచానికి భారత్ అవసరం ఉంది అన్నారు, తెలంగాణా రాష్టం లో కాకతియు ల పెరు తో ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయం గొప్ప గొప్ప వ్యక్తులను అందించింది అని, యూనివర్సిటీ కి రావటం చాల ఆనందం గా ఉంది అన్నారు, ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్టు, సహకరించిన సంస్థల కు కృతజ్ఞతలు తెలిపారు, తెలంగాణా సైన్సు కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి మాట్లడుతూ ఇన్నోవేటివ్ స్కిల్స్ అండ్ ఎంపవర్మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్ఫర్మేషన్ యంగ్ ఇండియా పై నిర్వహించటం, దానికి తగ్గట్టుగా విశ్వవిద్యాలయం లో ఏర్పాట్లు చేసినట్టు, వివిధ సెమినార్ హాల్ లలో దీమటిక్ సెషన్, ప్లీనరీ సెషన్ లు, పాటశాల విద్యార్థులు తో శాస్త్రవేత్తల ముఖాముఖీ, పాటశాల సైన్సు టీచర్ ల తో సమావేశం, ఎగ్జిబిషన్ లు నిర్వహిస్తాం అన్నారు, తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ జనరల్ సెక్రటరీ ఆచార్య ఎస్. సత్యనారాయణ, ట్రెజరర్ ఆచార్య ఎస్.ఎం. రెడ్డి వందన సమర్పణ గావించారు, ఈ కార్యక్రమం లో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ తో పాటు తెలంగాణా అకాడమి అఫ్ సైన్సు ఫెలో లు, పాలకమండలి సభ్యులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు,శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. అతిధులు చే తెలంగాణా సైన్సు కాంగ్రెస్ అబ్స్ట్రాక్ట్ ను విడుదల చేసారు, అదే విధంగా తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సు సహకారం తో అల్ ఇండియా రేడియో విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగసూరి వేణుగోపాల్"భారతదేశం లో తోలి వనితా వైద్యులు" పుస్తకాన్ని, కాకతీయ విశ్వవిద్యాలయ జియాలజి విభాగ పూర్వపు విద్యార్థి ఎ.జి.ఎస్. రెడ్డి రచించిన"ది రీసెర్చర్స్ కంపాస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆడిటోరియంలో సైన్స్ కాంగ్రెస్ ప్లీనరీ నిర్వహణ మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ లో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియం లో 19 వ తేది ఉదయం ప్లేనరి సెషన్ నిర్వహించారు, ఈ ప్లేనరి సెషన్ లో హైదరాబాద్ సి.సి.ఎం.బి. డైరెక్టర్ డా. వినయ్ కే. నందుకూరి గారు"టిబిమెకానిస్టిక్ ఇన్‌సైట్స్ ఇంటు హౌ ది కాజేటివ్ పాథోజెన్ సర్వైవ్స్ ఇన్ ది హోస్ట్ (TB – mechanistic insights into how the causative pathogen survives in the host)###' అనే అంశంపై పవర్ పాయింట్ చేశారు. తన ప్రసంగంలో ఆయన క్షయ వ్యాదికి కారణమైన మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ (లీగితీ) లో ఔషధ నిరోధకత పెరుగుతున్నదీ, ఇది ప్రజారోగ్యానికి తీవ్రమైన సవాలుగా మారుతున్నదీ వివరించారు. MTB లో దీవితి రిపేర్ వ్యవస్థలో లోపం కలిగితే అది అధిక అనువర్తనశక్తిని (adaptability) పెంచుతుందని వివిధ పరిశోధనలు, స్టడీ లు చొప్పుతున్నాయి, దాని ద్వారా కొత్త ఔషధ లక్ష్యాలను గుర్తించవచ్చని చూపించామని తెలిపారు. ఇటీవల 2237 క్లినికల్ స్ట్రెయిన్‌లపై జీనోమ్‌వైడ్ అసోసియేషన్ విశ్లేషణ చేసి, ఔషధ నిరోధకతను ప్రేరేపించే కొత్త జన్యు కారకాలను గుర్తించామని, ముఖ్యంగా దీవితి రిపేర్ జీన్స్‌లో ఉన్న వేరియంట్ మ్యూటేషన్లు వాటి పనితీరును దెబ్బతీసి, యాంటీబయాటిక్ లేదా హోస్ట్ ఒత్తిడి పరిస్థితుల్లో బ్యాక్టీరియా ఎక్కువ కాలం జీవించడానికి సహకరిస్తాయని ఆయన వివరించారు. ఈ పరిశోధన ఫలితాలు భవిష్యత్‌లో క్షయ వ్యాధి నియంత్రణకు, కొత్త ఔషధాల అభివృద్ధికి కీలకంగా మారుతాయని డా. వినయ్ నందుకూరి గారు స్పష్టం చేశారు, ఈ కార్యక్రమాన్ని ఆచార్య్య. మోహన్ రావు, సైన్సు డీన్ ఆచార్య జి. హనుమంత్ చైర్ చేసారు. సెరికల్చర్ విభాగం కౌంటర్ భారీ ఆకర్షనీయంగా ఉంది కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో మూడు రోజుల (ఆగష్టు 19 - 21) తెలంగాణా సైన్స్ కాంగ్రెస్ సందర్భంగా నిర్వహించిన"సెరికల్చర్ విభాగ కౌంటర్" భారీ ఆకర్షణగా నిలిచింది. డాక్టర్ కే. సుజాత విభాగ విశిష్టతలను వివరిస్తూ,"ముల్బెర్రీ మరియు నాన్ ముల్బెర్రీ గూడిపట్టుచీలుకలపై బోధన, పెంపకం మరియు పరిశోధన నిర్వహించేది కాకతీయ యూనివర్సిటీ మాత్రమే అని వెల్లడించారు. పట్టు ఉత్పత్తులు, పట్టు పురుగుల పెంపకం, మల్బరీ తోటల ప్రాముఖ్యతను విశదీకరించారు. ఈ రంగంలో పెరుగుతున్న అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, అలాగే గృహ అవసరాలకు సంబంధించి ఉన్న అవకాశాలపై కూడా స్పష్టమైన వివరాలు అందించారు.







# మైక్రో పడగ..!

## పల్లెల్లో పుంజుకుంటున్న మైక్రోఫైనాన్స్ దందా

**పరకాల ప్రభాత వార్త :** పల్లెల్లో మళ్లీ మైక్రో ఫైనాన్స్ పడగ విప్పుతోంది. మహిళలు, చిరువ్యాపారులకు రుణాలు ఇస్తూ వారిని నిండా ముంచుతున్నారు. వడ్డీ వ్యాపారులు. అత్యవసరాన్ని ఆసరాగా చేసుకుని అధిక వడ్డీకి రుణాలు ఇచ్చి.. తీరా ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే వేధింపులకు గురి చేస్తున్నారు. గతంలో మైక్రో ఫైనాన్స్‌ల వేధింపులు తాళలేక ఎంతోమంది ఆత్మహత్య చేసుకున్న ఘటనలున్నాయి. అప్పట్లో ప్రభుత్వం వీటిని నిషేదించింది. మళ్లీ గ్రామాల్లో మైక్రో ఫైనాన్స్‌లు తమ కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి.మైక్రో ఫైనాన్స్ నిర్వాహకులు ముందుగా తమ ఏజెంట్లను గ్రామాల్లోకి పంపి, పేద మహిళలు, సంఘాల సభ్యులను కలుస్తున్నారు. వారం, 15రోజుల వాయిదా చెల్లింపులతో రుణాల ఆశ చూపుతున్నారు. పది నుంచి 12 మంది మహిళలను గ్రూపుగా ఏర్పాటు చేసి, 15 రోజుల్లోనే రుణం అందిస్తున్నారు. ఒక్కో గ్రామంలో 20 నుంచి 30 గ్రూపులు ఏర్పడి రుణాలు పొందినట్లు తెలుస్తోంది.పరకాల డివిజన్ లోని మండలాల్లో ఈ తరహా రుణాలు ఎక్కువగా ఇస్తున్నట్టు తెలుస్తోంది. ఈజీగా రుణం వస్తుండడంతో మహిళలు వీటికి ఆకర్షితులవుతున్నారు.కట్టడి చర్యలు కరువు...మారుమూల గ్రామాల్లో విచ్చలవిడిగా సాగుతున్న మైక్రో ఫైనాన్స్ లపై నిఘా కరువు అవుతుందన్న ఫిర్యాదులు వస్తున్నాయి. గ్రామాల్లో తరచుగా ఫైనాన్స్ సిబ్బందికి అమాయక ప్రజల మధ్య ఘర్షణలు జరుగుతున్నా బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్న అప్పు తీర్చాలంటూ ఉచిత సలహాలను ఇస్తున్నట్లు సమాచారం. ఎలాంటి పెట్టుబడి ఖర్చు లేకుండా తేలికగానే వస్తున్న అప్పులకు అలవాటు పడిన కొందరు మైక్రో ఫైనాన్స్ మాఫియా మాయలో పడి తీవ్రంగా నష్టపోతున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. డైలీ, వీక్లీ, మంత్లీ పేరిట అప్పులు ఇస్తూ వాయిదాలు పద్ధతిలో వసూలు చేస్తున్నారు. తెల్లవారుజామున సాయంత్రం వేళల్లో ఇంటికి వచ్చి వడ్డీ అసలుతో సహా వాయిదాలను చెల్లించాలని ముక్కుపిండి మరి వసూలు చేస్తున్నారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వడ్డీ వ్యాపారుల ఆగడాలను తట్టుకోలేక చిరు వ్యాపారాలు అమాయక కూలీలు, నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఇంట్లోకి చోరబడి వాయిదాలు చెల్లించాలంటూ బల వంతానికి దిగుతున్న అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. మైక్రో ఫైనాన్స్ రుణాలపై ఏమాత్రం అవగాహన లేని అమాయక నిరుపేదలు అప్పు చెల్లించేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చేసిన కష్టమంతా ఫైనాన్స్, వాయిదాలు వడ్డీలకే సరిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ మైక్రో ఫైనాన్స్ పై దృష్టి సారించి మైక్రో ఫైనాన్స్ బారిన పడిన ప్రజలకు భరోసా ఇచ్చి న్యాయం చేయాలని, మైక్రో ఫైనాన్స్ ని కట్టడి చేయాలని కోరుతున్నారు.

## ఎరువుల కోసం రైతులకు ఇబ్బందులు రానీయవద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ధర్మసాగర్ ఆగస్టు 19 (ప్రభాతవార్త):** వ్యవసాయ సాగులో కావాల్సిన విత్తనాలు, యూరియా సహా ఇతర ఎరువులు, పురుగు మందుల కోసం పిఏసిఎస్, గ్రోమోర్ కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువులు పురుగు మందులు విత్తనాల గోదాం,మన గ్రోమోర్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద యూరియా,ఇతర ఎరువులు,పురుగు మందులు, విత్తనాల విక్రయ ప్రక్రియను కలెక్టర్ దాదాపు నలభై నిమిషాల పాటు అక్కడే ఉండి పరిశీలించారు. పలు ఆధారాలతో యూరియాతోపాటు ఇతర ఎరువులు, పురుగు మందులు,విత్తనాల కోసం వచ్చిన రైతుల వివరాలను బయోమెట్రిక్ విధానంలో నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. పిఎసిఎస్,మన గ్రోమోర్ కేంద్రాలలో సరిపోను యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలు ఉన్నాయా లేదా అని అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానంలో రైతుల వివరాలను త్వరగా నమోదు చేసి రైతులకు కావలసిన యూరియా సహా ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అందించాలన్నారు. బయోమెట్రిక్ సిగ్నల్స్ లేవనే కారణంగా రైతులకు ఇబ్బందులు రానీయవద్దని, బయోమెట్రిక్ సిగ్నల్స్ బాగుండే విధం గా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. యూరియా సరఫరా సక్రమంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా కొరత రానీయకుండా వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు కలెక్టర్ తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ తహసిల్దార్ సదానందం నాయక్ తహసిల్దార్ సంతోష్ మండల వ్యవసాయ అధికారి రాజేష్ పిఏసిఎస్ కార్యదర్శి రాజిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**



**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు19, ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం బాలసదనంలో బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 29మందిని పరీక్షించి అందులో ఇద్దరికి జ్వర పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. దగ్గు, జలుబు, జ్వరం ఉన్న వారికి మందులు అందజేయడం జరిగిందని, అలెర్జి ఉన్న వారికి ఆయిట్‌మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. బట్టలను శుభ్రంగా డెటాల్ వేసి వేడినీళ్లలో ఎండలో ఆరబెట్టాలని సూచించారు. కప్పుకునే దుప్పట్లు కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే వంటగదిని శుభ్రంగా ఉంచాలని వర్కర్లకు పలు సూచనలు చేశారు. వేడివేడి ఆహార పదార్థాలు పిల్లలకు పెట్టాలని, ఈగలు, దోమలు వాలకుండా జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి దీపిక, సూపర్‌వైజర్ పుష్పలీల, ఏఎన్ఎం అరుణ, సూపరింటెండెంట్ ధనలక్ష్మి, చైల్డ్‌వెల్ఫేర్ ఆఫీసర్ సుగుణ, ఆశ కోమలత, సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**మహముత్తారం, ఆగస్టు 19, ప్రభాతవార్త**



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మహము త్తారం మండలంలో లూయిస్ దాగురె చిత్రపటానికి పూలమాల వేసి టెంకాయలు కొట్టి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమ ంలో మహము త్తారం మండల ఫోటోగ్రఫీ అధ్యక్షుడు ఎండి పాషా, ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, కోశాధికారి ఎండి షాజహాన్, కార్యదర్శి తాళ్లపల్లి నాగరాజు, ప్రచార కార్యదర్శి గజ్జల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ**

**మహముత్తారం, ఆగస్టు 19, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను, పెగడపల్లి గ్రామ సమీపంలోని పెద్దవాగును, మహముత్తారం మండలంలోని అలుగు వాగును పరిశీలించి కాటారం సిఐ నాగార్జునరావుకు మహముత్తారం ఎస్సై మహేందర్, సిబ్బందికి తగిన సూచనలను చేశారు. అదేవిధంగా మండలంలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారికి జిల్లా యంత్రాంగం పోలీసులు, ఎటువంటి సహాయం అయినా వెంటనే అందించడానికి సిద్ధంగా ఉన్నారని, ఏదైనా ఆపత్కర పరిస్థితి ఏర్పడినట్లయితే డయల్ 100 లేదా పోలీసులకు తెలియపరచాలని, జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజలను రక్షి ంచడానికి రెస్క్యూ టీం అందుబాటులో ఉందని ఆపద సమయంలో ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.

## త్వరితగతిన మరమ్మతులను చేపట్టాలి

**-ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా**

**-పెగడపల్లి ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**మహముత్తారం, ఆగస్టు 19, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని పెగడపల్లిలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలను ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ మంగళవారం చిత్ర మిశ్రా, ఏటిడబ్ల్యూఓ క్షేత్రయ్యలు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, వంటశాల, స్టోర్ రూమ్, బిల్డింగ్ రిపేర్ వర్క్స్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్ మొదలగునవి పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి రిపేర్ వర్క్స్ తొందరగా చేయాలని కోరారు. పాఠశాల వంటశాలను తనిఖీ చేసి పిల్లలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర శ్రీనివాస్,



## ఆడిటోరియంలో సైన్స్ కాంగ్రెస్ ప్లీనరీ నిర్వహణ

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త :**




మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్‌లో భాగంగా కేయూ ఆడిటోరియంలో మంగళవారం ప్లీనరి సెషన్ నిర్వహించారు. ఈ ప్లీనరి సెషన్‌లో హైదరాబాద్ సి.సి.ఎం.బి. డైరెక్టర్ డా. వినయ్ కే. నందుకూరి, టిబిమెకానిస్టిక్ ఇన్‌సైట్స్ ఇంటు హౌ ది కాజేటివ్ పాథోజెన్ సర్వైవ్స్ ఇన్ ది హోస్ట్ అనే అంశంపై పవర్ పాయింట్ చేశారు. తన ప్రసంగంలో ఆయన క్షయవ్యాధికి కారణమైన మైకోబాక్టీరియం ట్యూబర్కులోసిస్ (ఎంటీబీ)లో ఔషధ నిరోధకత పెరుగుతున్నదని, ఇది ప్రజారోగ్యానికి తీవ్రమైన సవాలుగా మారుతున్నదని వివరించారు. ఎంటీబీ లో డీఎన్ఎ రిపేర్ వ్యవస్థలో లోపం కలిగితే అది అధిక అనువర్తనశక్తిని పెంచుతుందని వివిధ పరిశోధనలు, స్టడీలు చొప్పుతున్నాయని తెలిపారు. దాని ద్వారా కొత్త ఔషధ లక్ష్యాలను గుర్తించవచ్చని చూపించామని తెలిపారు. ఇటీవల 2237 క్లినికల్ స్ట్రెయిన్‌లపై జీనోమ్‌వైడ్ అసోసియేషన్ విశ్లేషణ చేసి, ఔషధ నిరోధకతను ప్రేరేపించే కొత్త జన్యు కారకాలను గుర్తించామని, ముఖ్యంగా డీఎన్ఎ రిపేర్ జీన్స్‌లో ఉన్న వేరియంట్ మ్యూటేషన్లు వాటి పనితీరును దెబ్బతీసి, యాంటీబయాటిక్ లేదా హోస్ట్ ఒత్తిడి పరిస్థితుల్లో బ్యాక్టీరియా ఎక్కువ కాలం జీవించడానికి సహకరిస్తాయని ఆయన వివరించారు. ఈ పరిశోధన ఫలితాలు భవిష్యత్‌లో క్షయ వ్యాధి నియంత్రణకు, కొత్త ఔషధాల అభివృద్ధికి కీలకంగా మారుతాయని డా. వినయ్ నందుకూరి గారు స్పష్టం చేశారు, ఈ కార్యక్రమాన్ని ఆచార్య. మోహన్ రావు, సైన్సు డీన్ ఆచార్య జి. హనుమంత్ చైర్ చేశారు.

## ఆకర్షణీయంగా సెరికల్చర్ విభాగం కౌంటర్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాల య ఆడిటోరియంలో మూడు రోజుల (ఆగస్టు 19 - 21) తెలంగాణా సైన్స్ కాంగ్రెస్ సందర్భంగా నిర్వహించిన సెరికల్చర్ విభాగ కౌంటర్" భారీ ఆకర్షణగా నిలిచింది. డాక్టర్ కే. సుజాత విభాగ విశిష్టతలను వివరిస్తూ, "మల్బెర్రీ, నాన్ మల్బెర్రీ గూడిపట్టుపురుగులపై బోధన, పెంపకం, పరిశోధన నిర్వహించేది కాకతీయ యూనివర్సిటీ మాత్రమే అని వెల్లడించారు. పట్టు ఉత్పత్తులు, పట్టు పురుగుల పెంపకం, మల్బరీతోటల ప్రాముఖ్యతను విశదీకరించారు. ఈ రంగంలో పెరుగుతున్న అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, అలాగే గృహ అవసరాలకు సంబంధించి ఉన్న అవకాశాలపై కూడా స్పష్టమైన వివరాలు అందించారు.

## రైతన్నలకు అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు**

**పర్వతగిరి , ఆగస్టు 19, ప్రభాతవార్త**



కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నలు అరిగోసలు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని విధాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా రైతులను మాత్రం తీవ్రంగా కష్ట పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో పర్వతగిరి మండలాలంలో యూరియా కోసం రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ఆయన మాట్లాడారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క రైతు కూడా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ రైతులు యూరియా కోసం పడిగాపులు గాయాల్సిన పని లేకుండా నాట్ల సమయంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు యూరియా అందుబాటులో ఉంచేదని గుర్తు చేశారు. పదేళ్లలో ఏ ఒక్కరోజు యూరియా కొరత లేని విధంగా ఉంటే ఇప్పుడెందుకు ఇలా యూరియా కోసం రైతులు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రైతులను అన్ని విధాలఆదుకుంటున్నామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నరని అన్నారు.

## దేశ అభివృద్ధిలో రక్షణ సాంకేతిక రంగాల పాత్రకీలకం

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ (టీఎస్‌సీ-2025)లో డి.ఆర్.డి.ఓ (డీఆర్‌డీఓ) బెంగళూరు, ఎల్.ఆర్.డిఇ డైరెక్టర్ జి.విశ్వం "ఆర్ అండ్ డీ డిఫెన్స్ టెక్నాలజీస్, అపార్టునిటీస్ అండ్ ఛాలెంజెస్ -ఏ 2047 పర్స్పెక్టివ్స్" అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు. దేశ అభివృద్ధిలో రక్షణ సాంకేతికతల పాత్ర ఎంతో కీలకమని, రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి)పై ప్రభుత్వ పెట్టుబడులు, శాస్త్ర సాంకేతిక పురోగతి ఆధునిక రక్షణ అవసరాలను తీర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని ఆయన వివరించారు. భారతదేశంలో రక్షణ పరిశోధనలో డీఆర్‌డీఓ ఒకే ముఖ్యమైన ప్రభుత్వ సంస్థగా ఎన్నో దశాబ్దాలుగా పనిచేస్తూ, అకాడెమియా, పరిశ్రమలు, పరిశోధనా సంస్థల మధ్య అనుసంధానాన్ని పెంపొందించిందని ఆయన పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047" లక్ష్యాన్ని సాధించాలంటే స్టార్టప్ మిషన్‌ను మరింత ఉత్సాహంగా ముందుకు నడపడం అవసరమని ఆయన హితవు పలికారు. తన 30 ఏళ్ల అనుభవాన్ని ఆధారంగా చేసుకొని డి.ఆర్.డి.ఓలో రాడార్ సిస్టమ్స్, డిఫెన్స్ డిజైన్, ఆపరేషనలైజేషన్‌లో చేసిన కృషిని వివరించిన ఆయన, రాబోయే దశాబ్దాల్లో దేశ రక్షణ రంగం ఎదుర్కొనే అవకాశాలు, సవాళ్లను గుర్తించి ముందుగానే సిద్ధం కావడం ఎంతో కీలకమని స్పష్టం చేశారు.

# కాటారం వార్త

# ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల పరిశీలన

-వాగుల వద్ద ట్రాక్టర్లతో భారీ కేడింగ్‌లను ఏర్పాటు చేయాలి

-ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మహాముత్తారం, ఆగస్టు 19, ప్రభాతవార్త



వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ఠ నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం మహముత్తారం మండలంలోని మహాముత్తారం, యామనపల్లి, కేశవాపూర్, పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షి స్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పొంగుతున్న వాగులపై ప్రజలు ప్రయాణాలు చేయకుండా ట్రాక్టర్లు తో భారీ కేడింగ్ ఏర్పాటుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాగుల్లో చేపలు పెట్టేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. రహదారిపై నీళ్ల పారుతున్నందున ప్రజల రావాణా ఏ విధముగా చేస్తున్నారని పంచాయతి రాజ్, ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అజానగర్ మీదుగా వెళ్తున్నారని ప్రయాణం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం.శ్రీనివాసరావు, ఆర్అండ్‌బి ఈఈ రమేష్, పీఆర్ డిఈ రవీందర్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ గద్దం అనూష తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

-తాడిచర్ల గనిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

మల్హర్‌రావు, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో ఏఎమ్ఆర్ సంస్థ నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనిలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా భారీగా వర్షపు నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. ఓపెన్ కాస్ట్ రోజుకు లక్ష మెట్రిక్ టన్నుల ఓబీ, ఆరు వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. మూడు రోజుల వర్షాల కారణంగా 18 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు, మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఓబీకి అంతరాయం ఏర్పడిందని ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.

## 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

మల్హర్‌రావు/మహముత్తారం, ఆగస్టు 19, ప్రభాతవార్త



మల్హర్‌రావు తాడిచర్ల, మహాముత్తారం మండలాలకు చెందిన 108 అంబులెన్స్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో ఉన్నటువంటి మెడికల్ ఈక్యుమెంట్స్ వర్కింగ్ కండిషన్, మెడికల్ స్టాక్ వెరిఫై చేశారు. అదేవిధంగా రికార్డ్స్ అప్డేట్ చెక్ చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి, అత్యవసర సేవలలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందికి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో 108 డిస్టిక్ మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్, రేగొండ మెడికల్ ఆఫీసర్ హిమబిందు, ఎం సిహెచ్ఓ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీదేవి, 108 సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

-ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక

మల్హర్‌రావు, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూర్ గ్రామంలో మంగళవారం ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 24న వరంగల్ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభ గోడప్రతులను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులకు మేధావులకు రాజకీయ నాయకులకు, ప్రజాసంఘాల నాయకులు సభకు హాజరై ఆదివాసుల మీద జరుగుతున్నటువంటి హత్యాకాండకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా పిలుపునిచ్చింది. అదేవిధంగా ఆపరేషన్ కగార్‌ను ఆపి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘ వేదిక కో-కన్వీనర్ ఐతు బాపు, ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి పార్వతి, యువైఎఫ్ఐ అక్కల బాపు, రాష్ట్ర అధ్యక్షులు గుంటి బాబు, తుడుందెబ్బ మండల అధ్యక్షులు గద్దం లక్ష్మయ్య, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్, గొట్టం ఎల్లయ్య, సుంక వెంకటి, బీస్కుల లచ్చన్న, చేద మల్లేష్, అరవిందు లక్ష్మి, చెలియా, అరవండి మల్లక్క, కోట సమ్మయ్య, అరవండి విమల తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంథనికి మందకృష్ణ మాదిగ రాక

-ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మాడిపెల్లి శ్యాంబాబు మాదిగ

మల్హర్‌రావు, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేశారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్‌దారుల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మడిపెల్లి శ్యాంబాబు హాజరై మాట్లాడుతూ..నేడు మంథనికి మందకృష్ణ మాదిగ వస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడంతో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు అధిక సంఖ్యలో మంథనికి వచ్చి సమస్యల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వికలాంగులు దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని వారి పరిస్థితులు అగమ్య గోచరంగా ఉంటే ప్రభుత్వం వారి సమస్యను పట్టించుకోకపోవడం, ఇచ్చిన మాటను పక్కన పెట్టడం చూస్తుంటే వికలాంగులపై చిన్న చూపు ఉన్నదని స్పష్టమవుతుందనీ, ఇప్పటికైనా వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వికలాంగులకు రూ.6000 వితంతువులకు చేయుత పింఛన్ వృద్ధులకు, ఒంటరి మహిళలకు, చేనేత, బీడీ, గౌడన్నలకు 4000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా వారి సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పవని హెచ్చరించారు. వికలాంగులు ఏకతాటిపై వచ్చి మీ ప్రభుత్వం పై మరో పోరాటానికి సిద్ధం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఇన్చార్జులు దుమ్ము వెంకటేశ్వర్లు, రుద్రారపు రామచంద్రం, జిల్లా యువ సేన మంద తిరుపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపై వదిలితే చర్యలు తప్పవు

-కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి

కాళేశ్వరం, ఆగస్టు 19, ప్రభాతవార్త



పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి పేర్కొన్నారు. పశువుల యజమానులు తమ పశువులను వదలడంతో రాత్రి వేళలో రోడ్లపై పడుకోవడం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారని, భారీ వాహనాల రాకపోకలతో పశువులు మృతి చెంది నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈమేరకు పశువుల యజమానులకు నోటీసు ఇచ్చామని అన్నారు. పశువులు రోడ్లపై రాకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని లేదంటే గ్రామపంచాయతీ, పోలీస్ సమన్వయంతో యజమానులకు జరిమానా విధించడమే కాకుండ, పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు.

## అనారోగ్య బాధితునికి ఆర్థిక చేయూత

కాటారం, ఆగస్టు 19, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని గారెపల్లిలో గల మంత్రి వాడలో మంత్రి వెంకటస్వామి అనారోగ్యానికి గురి అయ్యాడు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపిటీసీ సభ్యులు తోట జనార్ధన్ వెంకటస్వామి ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయంగా కొంత నగదును వారికి అందించి తన ఉదారతను చాటుకున్నారు. పరామర్శలో వారితో పాటు మంత్రి పోచయ్య, మంత్రి సుధాకర్, మంత్రి మధు, మంత్రి దిలీప్ తదితరులు ఉన్నారు.

## ఎస్టీ కాలనీలో తాత్కాలిక డ్రైనేజీ ఏర్పాటు

-జేసీబి యంత్రాంగంతో పూడికతీత

కాళేశ్వరం, ఆగస్టు 19, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఇండ్లలోకి వరద నీరు చేరుతుంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ కాలనీలో లేకపోవడంతో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు ఇండ్లలోకి చేరడంతో కాలనీవాసులు 'ప్రభాతవార్త' దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో 'ప్రభాతవార్త' ఎస్టీ కాలనీపై పట్టింపేది అనే కథనాన్ని ప్రచురించింది. దీంతో స్పందించిన అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎస్టీకాలనీలో తాత్కలికంగా జేసిబీ యంత్రంతో వరద నీరు ఇండ్లలోకి వెళ్లకుండా పూడికను తీపించారు. తాత్కలికంగా కాకుండా శాశ్వతంగా డ్రైనేజీ పనులు చేపట్టాలని, ఎస్టీ కాలనీలో వరదనీరు చేరడంతో చాలా మంది అనారోగ్యాల భారిన పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ నిర్మాణం కోసం శాశ్వత పనులు చేపట్టాలని కోరుతున్నారు.



# పని గంటలను సక్రమంగా వినియోగించుకోవాలి

**భూపాలపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త**

సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ అవగాహన సమావేశాలలో భాగంగా ఏరియా వర్క్ షాప్, సింగరేణి హాస్పిటల్ , జిఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన అవగాహణ సమావేశంలో భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ ఎస్ డి ఎల్ యంత్రాలను, నిర్ధేశిత లక్ష్యం లు వచ్చే విధంగా బొగ్గు నడపాలని భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని, డిపార్ట్మెంటల్ ఖర్చులను, తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి



సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏరియా వర్క్ షాప్ లో కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని త్వరలోనే పరిస్కరిస్తాను అని తెలిపారు, హాస్పిటల్ కి ఏ ఉద్యోగి వచ్చిన, వారి కుటుంబ సభ్యులు వచ్చిన, వారికి త్వరగా వైద్యం అందేలా చూడాలి అని సూచించారు. ఉద్యోగికి త్వరగా వైద్యం అందడం ద్వారా, కోలుకొని ఉత్పత్తిలో భాగస్వామ్యం అవుతారు అని తెలిపారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. జిఎం ఆఫీస్ కి వచ్చిన ఉద్యోగి యొక్క ఫైళ్లను త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు ,ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగులు గైర్ హాజరు తగ్గించాలని విధులకు రాని ఉద్యోగులను ఉద్యోగులను సంస్థ లో నుంచి తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని కావున ఎలాంటి వారినైనా సంస్థ ఉపేక్షి ంచబోదని తెలిపారు . ఉద్యోగులు నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తే కంపెనీ ఏ విధమైన సహాయ సహకారాలకు వెనకాడ బోధని తెలియజేశారు. ఉద్యోగులు తెలిపిన సలహాలు సూచనలను వెంటనే అమలయ్యేలా కృషి చేస్తానని తెలియజేశారు. కావున ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేసి ఏరియాను ముందుకు తీసుకుపోవాలని ఆయన కోరారు, ఎస్ ఓ టు జిఎం. కవీంద్ర, ఎ జీఎం ఐ.ఈ. డి . జోతి, ఎ జీఎం ఈ!! ఎం, మాల ఎర్రన్న, డీజీఎం క్వాలిటీ కృష్ణ ప్రసాద్, ఏరియా సేఫ్టీ అధికారి ప్రసాద్, డీజిఎం ఫైనాన్స్ రాజేశ్వర్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఏరియా పర్చేస్ అధికారి ప్రదీప్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ , సీఎంఓఐ ప్రెసిడెంట్ నజీర్, సంక్షేమ అధికారులు ఇతర ఉన్నతాధికారులు, ఏఐటియుసి నాయకులు రవి, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి.మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

**దుగ్గొండి, ఆగస్టు 19, ప్రభాతవార్త**



ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం టాటా బిల్డింగ్ ఇండియా స్కూల్ వ్యాసరచన పోటీలు 2025-26ను పుర్కరించుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్వియ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులపై వ్యాసరచన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం పాటుపడాలన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. సీనియర్‌లలో ప్రథమ బహుమతి లోకేష్ గోల్డ్ మెడల్ సాధించారు. ద్వితీయ బహుమతి వి.దీపిక సిల్వర్ మెడల్, తృతీయ బహుమతి జీ.నాగశ్రీ ప్లస్‌బ్రాంచ్‌మెడల్ సాధించారు. జూనియర్‌లలో కే.శ్రీనిధి ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ సాధించారు. కే.సంజన ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్, కే.తనమ్ తృతీయ బహుమతి, బ్రాంచిమెడల్ సాధించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టాటా కన్సల్టెన్సి ప్రియాంక, ఉపాధ్యాయులు సుశీల, విజయలక్ష్మి, సునిత, ఎస్‌కె అహ్మద్, సంధ్యారాణి, మహేష్, కిరణ్‌కుమార్, రజిని, జుమ్మిలాల్, లీలావతి, కరుణ, శ్రీనివాస్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు సైకిళ్లకు పంపిణి

**చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోటరిక్లబ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణి చేపట్టారు. అలాగే సూరిపల్లి వాస్తవ్యులు దాత పల్లెపోతుల లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో 142మంది విద్యార్థులకు స్టేషనరీ అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ దాతలు ఇచ్చిన ఈ సహకారాన్ని విద్యార్థులు వినియోగించుకొని చదువుల్లో రాణించాలన్నారు. మండలమే కాకుండా ఉప్పరపల్లి పాఠశాల జిల్లా రాష్ట్ర స్థాయిలో తగిన గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఇందుకు ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. అలాగే విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమయాన్ని వృదా చేయకుండా చదువులపై దృష్టి పెట్టి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ సమావేశానికి పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ అధ్యక్షత వహించగా ఇందులో రోటరి క్లబ్ అధ్యక్షుడు తోట వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణారెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, వెంకన్న, ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, విజయ్‌కుమార్, సిహెచ్ మాధవి, మొగిళి, సుందర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దొంతి చిత్రపటానికి పాలభిషేకం

**చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**



మండలంలోని తిమ్మారాయుని పహాడ్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి జోజిపేట తిమ్మరాంపాడు గ్రామాల మీదుగా చంద్రు తండా వరకు ఇటీవలే బీటి రోడ్డు నిర్మాణం పూర్తయింది నర్సంపేట ఎమ్మెల్యే సహకారంతో రోడ్డు నిర్మాణం పూర్తి కావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు ఈ మేరకు గ్రామంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే పూర్తి సహకారం అందిస్తున్నందున ప్రజలు వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎటుకూరి బాలేజోజి. బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, నాగోత్ గోవయ్య, పూదోట శౌరిరాజు, పూదోట అర్లయ్య, మల్లవరపు ఎన్నయ్య, ఏదపల్లి జయరాజు, ఎం.విజయ్, ఎండి. నిజాం, బోడ సేవ్య, చాగంటి చిరంజీవి, ఎండి.బాబు, కే. అనంతయ్యంత, రసీదు, ఎం.నరేష్, శోభ, సుధ తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ

**గణపురం ఆగస్టు 19 ప్రభాత వార్త**



ఫోటోగ్రఫీ పితామహుడు ఫోటో కెమెరా టెక్నాలజీని అభివృద్ధి చేసి, ఫోటోగ్రఫీ సాంకేతికతను , కళను ప్రపంచానికి తెలియజేసిన లూయిస్ మాండే డాగురే జన్మదినాన్ని మంగళవారం గణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేశారు. అసోసియేషన్ మండల అధ్యక్షులు యండి షేక్ మదర్ గౌరవ అధ్యక్షులు మోరె రాజు నాగపురి శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్ సహాయ కార్యదర్శి లావుడ్య వినోద్ కుమార్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ వైర్లను తక్షణమే తొలగించాలి

**భూపాలపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త**



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ కార్పోరేట్ కార్యాలయం, విద్యుత్ భవన్ హన్మకొండ లో మంగళవారం సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి 16 సర్కిళ్ల ఎస్ ఈ, డి ఈ ఆపరేషన్, డి ఈ టెక్నికల్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ..... గత ఏడాది నుంచి పోల్ ల పైన ఉన్న కేబుల్ వైర్లు తొలగించమని కేబుల్ ఆపరేటర్లకు విన్నవించిన పట్టించుకోవడం లేదని, విద్యుత్ ప్రమాదాల జరుగుతున్నాయని ,అందుకు అనుగుణంగా కేబుల్ వైర్లు రి అలైన్మెంట్ చేసుకోవాలని లేని యెడల తొలగించాలని 16 సర్కిళ్ల ఎస్ .ఈ లను ఆదేశించారు . గుత్తులుగా కేబుల్ వైర్లు ఉండటం చేత ప్రమాదాలు జరుగుతున్నాయని, మొదట ప్రజల భద్రత ముఖ్యమని పేర్కొన్నారు . చక్కగా ఒక పద్ధతి ప్రకారం కేబుల్ వైర్లు అమర్చుకోవాలని సూచించారు . లేని యెడల తొలగించాలని స్పష్టం చేశారు . అలాగే వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను సందర్శించాలని ప్రమాద భరితంగా ఉన్న లైన్ ల క్లియరెన్స్ చేపట్టాలని అన్నారు . రోజు రోజు కు విగ్రహాల ఎత్తు పెంచి విగ్రహాల తయారు చేస్తున్నారని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు . ఎత్తు గల విగ్రహాల తరలింపు సమయంలో లైన్లకు తగలకుండా లైన్ ల డిస్ కనేకనెక్షన్ చేయాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు . దుర్గ మాత పండుగ కూడా త్వరలో వస్తుంది కనుక జాగ్రత్త వహించాలని అన్నారు . వినాయక నిమజ్జన రూట్ లన్ని తనిఖీ చేపట్టాలని అన్నారు . రూట్ క్లియరెన్స్ ఉండేలా ఇప్పటినుండే సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు . వినాయక మండపాలు పెట్టె సభ్యులతో మాట్లాడి విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని 16 సర్కిళ్ల ఎస్ .ఈ ల కు చెప్పారు . అందరి సమన్వయంతో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వివరిస్తూ పండుగలను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో 16 సర్కిళ్ల ఎస్ ఇ, డిఈ ఆపరేషన్, టెక్నికల్ అధికారులు పాల్గొన్నారు .

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**చిట్యాల, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

మండలం కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో బుర్ర రాజయ్య గౌడ్ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి కిరణ్ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ సీనియర్ నాయకులు చెక్క నరసయ్య రేగొండ మండలం ఉపాధ్యక్షులు శివ కృష్ణ ,సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పరామర్శించి ఓదార్చారు, మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ములుగు లో ఘనంగా ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం



*ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని రామప్ప ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజున ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ రహదారిపై బాలాజీ నిరంజన్ ఫోటో స్టూడియో ముందు ప్రపంచ ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాల వేసి మిఠాయిలు పంపిణీ చేశారు. డాగూరే చిత్రపటంతో జాతీయ రహరి పై ర్యాలీ నిర్వహించి ఫోటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఫోటోగ్రాఫర్ లను ఉద్దేశించి రామప్ప ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కందుల రవీందర్, జక్కుల సదానందం మాట్లాడుతూ 1839 ఆగస్టు 9న ఫ్యాన్స్ ప్రభుత్వం డగేరియా టైప్ అనే మొదటి ప్రాక్టికల్ ఫోటోగ్రఫీ ప్రక్రియను ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచిందని అన్నారు. ఈ విధానం ద్వారా లోహపు పలక పైన స్పష్టమైన శాశ్వత చిత్రాలను తీయగలిగారని తెలినారు. ఫ్రెంచ్ ఆవిష్కర్త లూయిస్ డాగూరే ఈ ప్రక్రియను అభివృద్ధి చేసి మొదటిసారి ఫోటోగ్రఫీ ఒక శాస్త్రీయ ఆవిష్కరణగా ప్రజల కందరికి కళా రూపంగా మార్చాలని గుర్తు చేశారు. లూయిస్ డాగూరియా ప్రపంచంలోని అందరికీ అందుబాటులోకి ఆగస్టు 19వ తేదిన 1939 రోజున బహుమతిగా అందించారని అన్నారు. ఆరోజు నుండి ఆగస్టు 19న ఫోటోగ్రాఫర్స్ అందరూ ఒక పండుగ వాతావరణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డే జరుపుకుంటున్నామని అన్నారు. ఫోటోగ్రాఫర్ అంతా ఐకమత్యంతో ఉండాలని కోరారు. నిరుద్యోగ యువతీ, యువకులు జీవనోపాధి కోసం ఫోటోగ్రఫీ రంగాన్ని ఎంచు కుంటున్నారని గుర్తు చేశారు. రోజు రోజుకు అత్యాధునిక పరిజ్ఞానంతో ఫోటో గ్రఫీ రంగం అభివృద్ధి చెందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ సంసిద్ధులై ఫోటోగ్రఫీ రంగంలో రానించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోటోగ్రాఫర్లకు ఆరోగ్య బీమాతో పాటు కార్పోరేట్ ఆసు పత్రులలో ఉచిత వైద్యం అందించే విధంగా జీవోలు తీసుకురావాలని కోరారు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకొని జీవిత భద్రత లేని ఈ రంగంలో ఎందరో నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు పొందుతున్నారని అన్నారు. ఇలాంటి ఫోటోగ్రఫీ రంగాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ గాదం దేవేందర్, యుగంధర్, కుసుమ రాజు, శ్రీనివాస్, నవీన్, సతీష్, ముకులోత్ శరత్, బోనాల వినీత్ చారి, చిదర్ల సాయి, ఆజ్మీర సునిల్, విజేయ్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వార్త కథనానికి స్పందించిన అధికారులు

*ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :*

డాటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం అవుట్సోర్సింగ్ లో సీనియార్టీ నిబంధనలో లేదని నీటిపారుదల శాఖ ములుగు చీఫ్ ఇంజనీర్ కుమారస్వామి తెలిపారు. 9 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ల ఔట్సోర్సింగ్ కింద వినియోగించుకొనుటకు ములుగు యూనిట్ కు కేటాయించడం జరిగిందనీ అన్నారు. అట్టి 9 మందిని 31. 3. 2025 వరకు యూనిట్లో కొనసాగించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తొమ్మిది మంది నుండి కేవలం ఐదుగురిని మాత్రమే కొనసాగించాలని ఆదేశాలు రావడంతో 9 మంది నుండి ఐదుగురిని మాత్రమే ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికలో సీనియారిటీ ప్రాతిపదిక నిబంధన లేదని ఆయన పేర్కొన్నారు. అయితే మిగతా నలుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా కొనసాగించేందుకు గాను అనుమతి కోసం పై అధికారులకు లేఖ ద్వారా కోరడం జరిగిందనీ చీఫ్ ఇంజనీర్ తెలిపారు. ఇటీవల శివ మోహనకృష్ణ అడిషనల్ కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రంలో ఆరోపించిన ఆరోపణలు నిరాధారమైనవని ఆయన స్పష్టం చేశారు.

## జ్ఞాపకాలు పదిలం.. భావాలు సజీవం

*చిట్యాల రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :*

ఒక మాట విన్నా.. చదివినా కొన్నాళ్లకు మర్చిపోతాం.. కానీ ఒక చిత్రాన్ని చూస్తే అది మదిలో నిలిచిపోతుంది. వంద పదాల్లో వ్యక్త పరచలేని భావం.. ఒక చిత్రంతో తెలుస్తుంది. అందుకే ఫొటోగ్రఫీకి భాష లేదు.. ఏ ప్రాంతం వారైనా.. ఏ భాష వారితోనైనా చిత్రం మాట్లాడేస్తుంది. కవికందని భావాన్ని చిత్రం కళ్లముందు ఉంచుతుంది.. ఎంతో మంది భావకుల మెదళ్లను కదలిస్తుంది.. ప్రకృతి రమణీయతను కనుల విందు చేస్తూ ఆహ్లాదాన్ని పంచుతుంది. సమస్యను కళ్లకు కట్టి అధికారుల కళ్లు తెరిపిస్తుంది. చిత్రానికి ఉన్న బలమది. ఎన్నో దృశ్యాలను మన చెంతకు చేరుస్తుంది.. నేటి ఆధునిక యుగంలో ఫోటోగ్రఫీ ఒక అంతర్భాగమైంది.. లక్ష అక్షరాలకు సమానం.. ఒక చిత్రం అంటారు. ఫోటోలు తీయని వారంటూ ఉండరు. ఫేస్ బుక్, వాట్సప్ లో విరివిగా ఫోటోలు అప్లోడ్ చేస్తుంటారు. కొన్ని చిత్రాలు అక్కడి పరిస్థితులను కళ్లకు కడుతూ ఉంటే.. మరికొన్ని సమస్యల పరిష్కారానికి వారధిగా నిలుస్తున్నాయి. అందుకే చిత్రం చరిత్రపుటల్లో చెక్కు చెదరకుండా నిలిచి పోతుంది, ఫోటో అంటే చిత్రం.. గ్రఫీ అంటే గీయడం.. ఈ రెండు గ్రీకు పదాల కలయికనే ఫోటోగ్రఫీ. అంటే కాంతితో చిత్రాన్ని గీయడం. 18వ శతాబ్దంలో నలుపు తెలుపులతో ప్రారంభమైన ఫోటోగ్రఫీ కాలక్రమంతో వన్నెలద్దుకుంటోంది. మొదటిసారిగా ఛాయా చిత్రాన్ని నేసెఫోర్ నీప్సే అనే ఫ్రెంచ్ పరిశోధకుడు ఓ కాగితంపై సిల్వర్ క్లోరైడ్ కోటింగ్ ద్వారా ఫొటో తీశారు. కానీ నల్లగా వచ్చింది. తర్వాత పరిశోధనలు చేసి పెట్రోలియం ఉపఉత్పత్తి అయిన బిటుమెన్ ఆఫ్ జూడియా అనే రసాయనాల మిశ్రమాన్ని పెవటెర్ అనే మెరుగు పెట్టిన పల్లెం మీద పూసి ఛాయాచిత్రాన్ని తీశారు. ఆయన మరణానంతరం దీనిని లూయిస్ డ్యాగురే ఆప్రక్రియను కొనసాగించి 1839 ఆగస్టు 19న ఫ్రెంచ్ ఆకాడమీ ఆఫ్ సైన్స్ సమావేశంలో ప్రదర్శించారు. అప్పటి నుంచి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహిస్తున్నారు. నేడు ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం సందర్భంగా చిత్రమాలిక ఇలా..

## నియోజకవర్గ కేంద్రాల్లో దళిత బంధు నిరసన కార్యక్రమాలు చేపట్టాలి



తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్

**ములుగు, ఆగస్టు 19,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు దాటిన వివిధ జిల్లా కలెక్టర్ల ఎకౌంట్లో ఉన్న దళిత బంధు నిధులు విడుదల చేయకుండా, అలాగే అంబేద్కర్ అభయహస్తం పథకం ప్రారంభించకుండా, చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ లోని అంశాలను అమలు చేయకుండా దళితులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికి త్వరలోనే మంత్రుల నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగుల మహేష్ అన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్ రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ తో కలిసి పత్రిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోగిల మహేష్ మాట్లాడుతూ 18 నెలలుగా ఎన్నో ఉద్యమాలు చేసిన రేపు మాపు నిధులను దళిత బంధు బాధితుల ఎకౌంట్లో జమ చేస్తామని చెప్తూ దళితులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసమే దళితులను వంచించడానికి మేనిఫెస్టోలో అంబేద్కర్ అభయహస్తం మరియు చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ను పెట్టినట్లు స్పష్టంగా దళితులకు అర్థమవుతుందని తగిన గుణపాఠం చెప్పడానికి ప్రతిపక్షాలను మరియు మేధావులను దళిత సంఘాలను కలుపుకొని దలిత బంధు సాధన సమితి కార్యాచరణలో వారిని భాగస్వామ్యం చేస్తామని తెలిపారు..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ఒక్క దళితులు కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వద్దని వారు కోరారు... దళితులంతా ఐకమత్యంగా ముందుకు సాగాలని ఓటు ద్వారానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోగిల మహేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు ఎనగందుల మొగిలి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో బహుమతులు అందుకున్న ఫొటోగ్రాఫర్ శ్రావణ్

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐ అండ్ పిఆర్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో వెంకటాపూర్ మండలం పాలంపేట (రామప్ప) గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ తడండ్ల శ్రావణ్ కు కేటగిరి 2 ఇందిరమ్మ ఇల్లులో తృతీయ బహుమతి మరియు కేటగిరి 4 రాజీవ్ యువ వికాసంలో కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు సంక్షేమ పథకాల పైన తీసిన ఛాయా చిత్రాలకు గాను పోటీ నిర్వహించగా అందులో ఇందిరమ్మ ఇల్లు ఫోటోకు తృతీయ బహుమతి మరియు రాజీవ్ యువ వికాసం ఫోటోలు ఎంపిక చేశారు. ఈ బహుమతిని మంగళవారం హైదరాబాద్ లోని గ్రీన్లాండ్స్ గ్రీన్ పార్క్ హోటల్ లో సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సిహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శ్రావణ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోటోగ్రాఫర్లు యాజమాన్యానికి ఫోటోగ్రాఫర్ తడండ్ల శ్రావణ్ కృతజ్ఞతలు తెలిపారు. శ్రావణ్ రాష్ట్రస్థాయిలో పలు జాతీయ స్థాయిలో 30 కి పైగా అవార్డులు అందుకోవడం విశేషం..

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు

*చిట్యాల రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గోర్తి ఈశ్వర ట్రస్ట్ నిజావాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తిరుపతి రెడ్డి ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచిన ఉప్పల అజయ్కు రూ.5 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వలిగొండ గాయత్రికి రూ.3 వేలు నగదు బహుమతితో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, మెమెంటోలు ప్రధానం చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మా ఆకాంక్ష అని, ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది పిల్లలు ఉత్తేజం పొందుతారు అని ట్రస్ట్ చైర్మన్ తిరుపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సబిహా, సభ్యులు వెంకటేష్ గౌడ్, సాయన్న, పరమేశ్ గౌడ్, నాజర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గుమ్మి కృష్ణారెడ్డి, పాలెం సత్తయ్య, మాజీ సర్పంచ్ తాటి సరోజన రవీందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వలిగొండ పద్మ, మాజీ చైర్మన్ వలిగొండ సునీత, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, వహీద్, నర్సయ్య, లీలావతి, వాలంటీర్ చందన, స్వీపర్ నర్సింహా, ఎండీఎం వర్కర్ పద్మ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిండి ప్రాజెక్టుకు జలకళ

### పెరిగిన సందర్శకుల తాకిడి



**డిండి, ఆగస్టు 19, ప్రభాతవార్త,** నల్గొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. సుందరమైన జలదృశ్యాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. 36 ఫీట్ల ఎత్తు ఉన్న డిండి ప్రాజెక్టు 2.45 టీఎంసీల నీటి సామర్థం కలిగి ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడంతో ప్రాజెక్టు నుంచి నీరు అలుగుపారుతోంది. రాష్టంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్టుల్లోకి వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుంటున్నాయి. ఈ సందర్భంగా డిండి ప్రాజెక్టు ఇరిగేషన్ ఎఈ పరమేష్ మాట్లాడుతూ ప్రాజెక్టుకి ఇన్ఫ్లో 13100 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 13250 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని తెలిపారు. ప్రాజెక్టు అలుగు పోస్తుండటంతో చూసేందుకు పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివస్తున్నారు.

# గొత్తెకోయగూడెంలల్లో ఆలనా పాలనా

ప్రపంచ పోటోగ్రఫీ దినోత్సవంలో బాగంగా సేవా కార్యక్రమాలు,,





**మేడారం ప్రభాతవార్త ఆగస్టు I9)** ప్రపంచపోటో గ్రఫీదినోత్సవం పురస్కరించుకుని హన్మకొండకు చెందిన టీమ్ ఏజెన్సీలో పర్యటించారు. మొండ్యాల తోగు, కొండపర్తిలోని గొత్తెకోయగూడెంలను ఆ టీమ్ సందర్శించారు. అనిల్ రెడ్డి ఆద్వర్యంలో టీమ్ సబ్యులు రెండుగూడెంలను సందర్శించి గొత్తెకోయల యేగ, క్షేమాలను అడిగి తెల్సుకున్నారు. అడవుల్లో ఉంటున్న వాల్లబాగులను అడిగారు. మొండ్యాలతోగులోని బడిపిల్లలకు పలకలు, బ్యాగులు, పండ్లుపంపిణిచేశారు. ఇక్కడ నివశించె గొత్తెకోయప్రజల సౌకర్యా లను, సమస్యలను తెలుసుకున్నారు. అనంతరంకొండపర్తిలోని గూడెంను సందర్శించి అక్కడిపిల్లలకు పలకలు, బ్యాగులు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్బంగ వారు మాట్లాడుతు మీ గూడంలను సందర్శించి, బాగోగులను ప్రపంచపోటొగ్రఫీ పండుగను ఇక్కడ నిర్వ హించాలని సూచించారు. పేదలకు సేవచేయడం ఎంతో అదృష్టంగా ఉందన్నారు. ఏ సేవా కార్యక్రమం చేయలని అనుకున్నా, మొండ్యాలతోగు, కొండపర్తి, చింతల మొరీ, దేవునిగుట్ట, నార్లాపురం సమీపంలోని తక్కెళ్లపాడు గొత్తెకోయ గూడెంను సందర్శించితె బాగుంటుందని తెలిపారు పేదప్రజలకు సేవ చేయడం ఎంతో బాగ్యంగా తాముబావిస్తున్నట్లు తెలిపారు. ఈ గూడెంలలోని పిల్లలు బాగాచదువుకుని ప్రయెజకులు కావాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో సాహయకులు నిమ్మలబాలరాజు, ఎనుగంటి సంజయ్, పి రాంబాబు తదితరులు ...మొండ్యాలతోగులో బడినిర్వ హన ఎంతో సంతొషం,, మొండ్యాలతోగు గొత్తెకోయగూడంలో బడినిర్మిండం ఎంతో సంతోషం అన్నారు, ఇక్కడిపిల్లలు మంచిప్రతిభ కలిగినవారని అన్నారు. దట్టమైన ఇడవుల్లో ఉంటున్నప్పటికి ఎంతో తెలివితేటలు కలగడం ముచ్చట వేస్తుందన్నారు. మంత్రిసీతక్క ఇక్కడబడిని నిర్మించి చదువులు చెప్పించడం సీతక్క సేవాభావం రుణంతీర్చుకోలేనిదన్నారు. పిల్లలు చదువులమ్మ బడిలో అక్షరాలు నేర్చుకోని చక్కటి ప్రతిభవంతులు అవడం అభినందనీయమన్నారు. ఈగూడెంలో నుంచికూడ మంచిపోటోగ్రాఫర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. అక్షరాలు చదవడంలో వీల్లకు సాటి ఎవరులేరనె విదంగా ఉన్నారన్నారు.

# మహాజాతర పనులకు ఇప్పట్లో మోక్షం లేనట్లేనా,,,?

**గాలికి వదిలిన అదికారుల ప్రతిపాదనలు,**

**జాతర ఇంకా నాలుగు నెలలే మిగిలింది,,**

**పూజారుల గదులకె మరమ్మ త్తులు, పారిశుద్యం లేదాయె,**

**మేడారంప్రభాతవార్త ఆగస్టు I9 )** మహాజాతర సమీపిస్తుంది, ఇప్పట్లో మోక్షం కలుగదనె విదంగా తెలుస్తుంది. హడా ఉడిగా ప్రారంభించిన క్యూలైన్ పనులు గద్దెల పక్కన రేకులు వేశారు. కాని స్తంబాల మొదట కాంక్రీట్ పనులు చేయలేదు. కళ్యాణమండపం పక్కన గల క్యూలైన్లకు రేకుల పనులు ఇంకా ప్రారంభించనె లేదు. కాంట్రాక్టర్ నిర్లక్షమా లేక అధికారుల పట్టింపు లేకనా ప్రశ్నార్ధకంగా మారింది. ఇదిలా ఉండగా జూలై చివరివారంలో గగద్దెల వెనుక రోడ్డు, వెడల్పు కావాలని పూజారులు కలెక్టర్ మేడారం వస్తెతెలిపారు .పి ఆర్ ఉన్నతాదికారులకు ఆభాద్యతలు అప్పజెప్పారు. నాలుగూరోజుల్లో ప్రతిపాదనలు పంపిస్తె పనులుచేపట్టెందుకు నిధులు మంజూరి చేస్తారని అధికకరులను కలెక్టర్ ఆదేశించారు .కాని ప్రతిపాదనలు గాలికేవదిలివేశారు మహ జాతరకు చేపట్టవలసిన శాశ్వత పనులు ప్రారంబించక పోవడం ఎంత నిర్లక్షంగా ఉందని ఆరోపనలు వస్తున్నాయి. భక్తలకు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ముందస్తుగా పెద్దమొత్తంలొ నిధులను మహజాతరకు కేటాయించింది. ఆయాశాఖల అధికారుల్లొ కదలికలె లేకుండా పోయాయని విమర్సలు వస్తున్నాయి. గద్దెల వెనుకవైపున గతంలొ నిర్మించిన పూజారుల గద్దులు పారిశుద్యపనులు లేక అద్వాన్నంగా మారాయి. ఇటు దేవాదాయ శాఖ అధికారులు పట్టింపులేనట్లుగా ఉన్నట్లు ఆ గదులను చూస్తెతెలుస్తుంది. మహజాతరకు ముందస్తుగా భక్తులు పెద్ద మొత్తంలొ సందర్శించి మొక్కులు సమర్పిస్తున్నారు. శాశ్వతపనులు చేపట్టాలని మంత్రిసీతక్క పక్కాప్రణాళికలు రూపొందించమని ఆదేశించారు. కాని అధికారులు మాత్రం ఏకోశాన వినిపించుకోని విధంగా నిర్లక్షభావకంగా ఉన్నారనె విమర్సలు వస్తున్నాయి. జాతర పనుల్లొ ఏ ఒక్కటి కూడ ముందుకు సాగకపోవడం ఐటిడి ఏ అధికారులు కూడ ఏమాత్రం ఇటువైపున చూడటం లేదంటున్నారు.

# రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన సదస్సు

**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు19**



ప్రయోజనాలపై అవగాహన. కేతేపల్లి మండలం, నానో యూరియా పై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వాడకం వల్ల కలిగే లాభాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కేతేపల్లి మండల వ్యవసాయాధికారి పురుషోత్తం అన్నారు. ఈరోజు కేతేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు, నానో యూరియా వల్ల లాభాలునానో యూరియా అనేది ద్రవ రూపంలో ఉండే ఎరువు, ఇది మొక్కలకు సరైయినా మొత్తంలో అవసరమైన పోషకాలను అందిస్తుంది. సాంప్రదాయ యూరియా గ్రాన్యులర్ యూరియాతో పోలిస్తే, నానో యూరియాకు అనేక లాభాలున్నాయి, పంట దిగుబడి పెరుగుదల: నానో యూరియాను ఆకులపై పిచికారీ చేయడం వల్ల, మొక్కలు పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహిస్తాయి. దీనివల్ల పంట దిగుబడి 8!! వరకు పెరుగుతుందని అంచనా. ఎరువుల వినియోగ సామర్థం, సాంప్రదాయ యూరియాలో దాదాపు 30 50!! నత్రజని నేలలోంచి ఆవిరైపోతుంది లేదా లీచ్ అవుతుంది, నానో యూరియాలో ఈ నష్టం చాలా తక్కువగా ఉంటుంది, ఎందుకంటే ఇది నేరుగా మొక్కల ఆకుల ద్వారా శోషించబడుతుంది. దీంతో, తక్కువ యూరియాతోనేఎక్కువ ప్రయోజనం పొందవచ్చు. పర్యావరణానికి మేలు: తక్కువ మొత్తంలో యూరియా వాడటం వల్ల భూగర్భ జలాల్లోకి నత్రజని చేరడం తగ్గుతుంది. ఇది పర్యావరణ కాలుష్యాన్ని నివారిస్తుంది, ఖర్చు ఆదా నానో యూరియా తక్కువ పరిమాణంలో అవసరం కాబట్టి, రవాణా, నిల్వ ఖర్చులు తగ్గుతాయి. అలాగే, తక్కువ ఎరువును వాడటం వల్ల రైతులకు డబ్బు ఆదా అవుతుంది. మెరుగైన పంట నాణ్యత: నానో యూరియా వాడకం వల్ల పంటల నాణ్యత కూడా మెరుగుపడుతుంది సాంప్రదాయ యూరియా బస్తా ధర రూ.266 కాగా, నానో యూరియా అరలీటర్ డబ్బా రూ.225 మాత్రమేనని, ఇది ఒక ఎకరానికి సరిపోతుందని వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు అందించే నానో యూరియా, పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని వ్యవసాయ అధికారి పురుషోత్తం వివరించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఏఈఓ బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## నీట మునిగిన పొలాలు

**రైతన్నలను అతలాకుతలం చేసిన భారీ వర్షాలు**

**ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతన్నల విన్నపం**





**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు I9:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, వరద నీటితో మండల కేంద్రంలోని ఆకుల వారి ఘనపూర్ శివార్ పరిధిలోని 104 !!11 1 సర్వే నెంబర్ల మరియు చుట్టుపక్కల పరిధిలో గల సుమారు 40 ఎకరాల వరి పంట నీట మునిగిందని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు బట్ట కొమురయ్య ,జునుగరి సదానందం తదితరులు తెలిపిన వివరాల ప్రకారం ఆకులవారి ఘనపూర్ శివారు పరిధిలోని 40 ఎకరాల వరి పంట భారీ వర్షం ,వరద నీటితో నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఒక్కొక్క రైతు ఎకరానికి సుమారు 20వేల రూపాయల వరకు పెట్టుబడి ఖర్చు చేశామని ,భారీ వర్షపు వరదతో పంట పొలాలు నీటిలో మునిగి దర్శనమిస్తున్నాయని, నీట మునిగిన వరి మొత్తం కుళ్ళిపోతున్నాధని, ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అసలే గత రెండు సంవత్సరాలుగా రైతులకు మిర్చి మరియు వరి పంటలపై పెట్టుబడులు రాక తీవ్రంగా నష్టపోయి దిక్కు తోచని స్థితిలో రైతన్నలు ఉన్నారని, ములి గే నక్కపై తాటికాయ పడ్డ చందంగా భారీ వర్షాలు వరదలతో తీవ్రనష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఇచ్చే కొత్త ఎరువులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 19*



తక్కువ ఖర్చుతో ఎక్కుల లాభం ఇచ్చే కొత్త తరహా ద్రవ ఎరువు నానో యూరియాను ప్రతి ఒక్కరూ సద్వినియోపరుచుకోవాలని మండల వ్యవసాయ అధికారి గౌతమ్ అన్నారు. మంగళవారం నానో యేరియా యొక్క ప్రయోజనాలను వివరిస్తూ ఘన రూపంలో ఉన్న యూరియాకి ప్రత్యామ్నా యంగా నానో యూరియాను వాడడం వలన ఎన్నో ఉపయోగాలున్నాయని అన్నారు. నానో యూరియా అనేది ద్రవ రూపంలో ఉండే యురియా అని ఇది ఆకుల ద్వారా మొక్కలకు త్వరగా అందుతుందని వివరించారు. నానో యూరియా ముఖ్య లక్షణాలు ద్రవరూపంలో ఉంటుంది మరియ సూక్ష్మ రూపంలో ఉండటం వలన తక్కువ మోతాదులో వాడినా ఎక్కువ ప్రభావం చూపుతుందని, దీని వినియోగ సామర్థ్యం 80-90శాతం వరకు ఉండటమే కాకుండా, పర్యావరణ సహితంగా ఉంటూ నేల నీటి మరియు వాయు కాలుష్యం కాకుండా ఉంటుందని వివరించారు. నానో యూరియా ఒక్క బాటిల్ 500 ఎంఎల్ 45 కేజీల బస్తా యూరియాతో సమానంగా నత్రజనిని అందిస్తుందని, ఒక్క యూరియా బస్తా ధర 266.50/ కాగా అర లీటర్ నానో యూరియా ధర కేవలం 225 రూపాయలు మాత్రమే అని తెలిపారు. దీనిని ఉపయోగించే విధానం ఒక లీటర్ నీటికి 2 నుంచి 4 మిల్లీలీటర్ల నానో యూరియా ను కలిపి పంట పెరుగుదల దశలో 1-2 సార్లు వాడితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. కాబట్టి అన్ని ఫర్టిలైజర్ డీలర్ షాపులలో లభ్యం అవుతున్న నానోయూరియాని వాడాలని మండల వ్యవసాయ అధికారి కె.గౌతమ్ అన్నారు.

# కార్మిక శక్తిని హైదరాబాద్ నడిబొడ్డున తేల్చుకుంటాం

*ధర్మసాగర్ ఆగస్టు 19 (ప్రభాతవార్త):*

కార్మిక శక్తి అంటే ఏమిటో హైదరాబాద్ నడిబొడ్డున తేల్చుకుంటామని తెలంగాణ భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ అన్నారు. మంగళవారం ఆయన పత్రికా ముఖంగా మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్రం లో సిద్దిపేట వేదిక గా కార్మికుల మహా ర్యాలి అనంతరం మహా సభ జరుపుకోవడం జరిగిందని సభకి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని రావాలని పలు మార్లు ఆహ్వానించడం జరిగిందనీ వస్తానని మాట ఇచ్చి అనివార్య కారణాల వలన హాజరు కాలేకపోతున్నానని అనడం విడ్డూరమని అంత పెద్ద ఎత్తున సభ నిర్వహించడం మంత్రి హాజరు కాకపోవడంతో కార్మికులంతా మనస్తాపానికి గురి అయ్యామని స్థానిక నాయకులు మా సభ కి వచ్చి మా కోరిక లని మా డిమాండ్ల నీ పరిచిలించి మీరు న్యాయమైన డిమాండ్ల నే కోరుకున్నారనీ ఇవి చేయడం రాష్ట్ర ప్రభుత్వ నికి పెద్ద పని ఏమీ కాదని మీ డిమాండ్ల పరిష్కారం కోసం మేము కూడా కార్మిక మంత్రిగారి దృష్టి రెండు మూడు రోజుల్లో తీసుక వెళ్తాం మీకు న్యాయం జరిగేలా చూస్తాం అని హామీ ఇవ్వడం జరిగిందనీ కానీ 21 రోజులు గడిచిన మా కార్మికుల డిమాండ్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ కనీసం పేపరు ప్రకటనలు కూడా రాకపోవడం మమ్మల్ని నిరుత్సాహ పరిచిందని ఇప్పటి వరకూ ఓపికతో ఉన్నామని ఇంకా నిరక్ష ్య ధోరణి రాష్ట్ర ప్రభుత్వ నికి మంచిది కాదని హెచ్చరిస్తున్నామని రాబోయే రోజుల్లో మా కార్మిక శక్తి ఏంటో నిరూపించు కోవలసి వస్తుందనీ మా కార్మికులు అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వ నికి ఇంత చులకనా ఎన్ అన్నారు

# పశువులు రోడ్లపై సంచరిస్తే తరలింపు తప్పదు

*పరకాల ఆగస్ట్ 19 (ప్రభాత వార్త)*



పరకాల పట్టణంలో ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని గోశాలకు తరలిస్థామని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మా ఒక ప్రకటనలో హెచ్చరించారు. పశువ ులను తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని సంచరిస్తున్న పశువులను సోమవారం తరలించారు. వాహన ప్రమాదాలకు కారణభూతమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షి ంచబోమని స్పష్టం చేశారు. పశువులను గోశాలకు తరలిస్తామని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. పశువుల యజమానులకు గతంలోనే హెచ్చరిక నోటీసులు జారీ చేసి ఉన్నామని, మీడియా మాధ్యమాల ద్వారా ప్రకటించి ఉన్నామని తెలిపారు.

# భూభారతి దరకాస్తులను పరిష్కరించాలి

*ధర్మసాగర్ ఆగస్టు 19 (ప్రభాతవార్త):*



ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించి భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల రికార్డులను తనిఖీ చేశారు. మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాల వారీగా నిర్వహించిన సదస్సులలో భూ సమస్యల కోసం వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారిగా త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల తాహసిల్దార్ సదానందం, నాయబ్ తహసిల్దార్ సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా పీ హెచ్ డీ పట్టా అందుకున్న వేముల రమేష్

*ఆగస్టు 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



: ఉస్మానియా యూనివర్సిటీ 84 వ స్నాతకోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్డీ పూర్తి చేసిన వేముల.రమేష్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , ఇస్రో చైర్మన్ డాక్టర్.వి.నారాయణన్ చేతుల మీదుగా పిహెచ్డి పట్టా అందుకున్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఉస్మానియా యూనివర్సిటీ 84 వ స్నాతకోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పిహెచ్డి పూర్తి చేసిన వేముల రమేష్ కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , ఇస్రో చైర్మన్ డాక్టర్.వి.నారాయణన్ లు పిహెచ్డి పట్టా అందించారు. అనంతరం వేముల రమేష్ మాట్లాడుతూ తను ఈ పట్టా అందుకునేందుకు సహకరించిన గైడ్ డాక్టర్. జీ. శ్రీనివాస్ రావు , తనకు సపోర్ట్ గా నిలిచిన కుటుంబ సభ్యులకు,మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

*పరకాల ఆగస్ట్ 19 (ప్రభాత వార్త)*



పరకాల పట్టణంలో అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం స్థానిక సివిల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ... ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు సమాజంలో చైతన్యం తెస్తున్నారని కొనియాడారు. ఫోటోగ్రఫీ రంగంపై ఎందరో యువకులు ఆధారపడి జీవిస్తున్నారని, నేటి ఆధునిక యుగంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకుని స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీధర్, రూరల్ అధ్యక్షుడు కే.కృష్ణ ప్రధాన కార్యదర్శి బండారి గిరి ప్రసాద్, కోశాధికారి గూడెల్లి శివ, ఉపాధ్యక్షుడు పసుల బిక్షపతి, ఆకుల వెంకటేష్, క్యాతం రాజు, సుమన్, రమేష్ సాయికిరణ్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాల్పుల విరమణ పై శాంతి చర్చల కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు విజ్ఞప్తి

*ఆగస్టు 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:దేశంలో ఎనిమిది నెలల నుండి మధ్యభారతంలో జరుగుతున్న మానవ హనాన్ని నిలిపివేసి తక్షణమే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని పూర్వ విప్ల విద్యార్థుల వేదిక తెలియజేసింది. స్థానిక హనుమకొండ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక నాయకులు మాట్లాడుతూ ఆదివాసి ప్రతినిధులు మరియు ఇది వరకే కాల్పుల విరమణ ప్రకటించిన మావోయిస్టు లతో శాంతి చర్చలు జరపాలి. భారత దేశ పౌర సమాజము, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ఉమ్మడిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కాల్పులు విరమించి శాంతి చర్చలను కోరుతున్నాయి. పేసా చట్టం1/70 అమలు కోసం భారత రాజ్యాంగంలోని ఐదవ ఆరవ షెడ్యూలు అమలు కోసం రాజ్యాంగంలోని 21వ ఆర్టికల్ ప్రకారం ఆదివాసుల జీవించే హక్కును కాపాడాలని వివిధ హక్కుల సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాయి తక్షణమే కాల్పుల విరమణ ఒప్పందం శాంతి చర్చలు



అమలు జరపాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కూరపాటి ప్రొఫెసర్ వెంకటనారాయణ, పులి సత్యం, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హన్మకొండ తీగల జీవన్ అడ్వకేట్,, ఆర్ బాలరాజు న్యూ డెమోక్రసీ, డాక్టర్ లక్ష్మీ ్మప్రసాద్ సామాజికవేత్త, డాక్టర్ చంద్రబాన్ సామాజికవేత్త, నున్న అప్పారావు న్యూ డెమోక్రసీ, డాక్టర్ ఎం శంకర్ నారాయణ, లాల్ నీల్ మైత్రి వేదిక, డాక్టర్ ఎం. వెంగల్ రెడ్డి, భారత్ బచావో, భరద్వాజ్ పూర్వ విప్లవ విద్యార్థుల కో కన్వీనర్, ఎంవి రమణ,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్‌పై పోలీసుల అవగాహన

*ప్రభాత వార్త, వర్ధన్నపేట, ఆగస్ట్ 19:*



వర్ధన్నపేటలోని జూనియర్ కాలేజీ స్టూడెంట్స్ కోసం పోలీస్ జాగృతి కార్యక్రమం ఘనంగా జరిగింది. మంగళవారం మధ్యాహ్నం 12:10 నుండి 2:00 గంటల వరకు వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిపల్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమాన్ని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ అంబటి నర్సయ్య మాట్లాడుతూ.. యువతను గంజాయి, మత్తు పదార్థాలు, డ్రగ్స్, గుట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ వంటి హానికర అంశాల నుండి దూరంగా ఉండాలని స్పష్టంగా సూచించారు. సైబర్ మోసాలకు గురికాకుండా, చదువుపై కేంద్రీకృతంగా శ్రద్ధ పెట్టాలని, రోడ్డు ప్రమాదాల, డయల్ 100, షీటీమ్‌లు, ఈవ్‌టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి సమస్యల గురించి కూడా అవగాహన కల్పించారు.

# భద్రత ప్రమాణాలను పకడ్బందీగా పాటించాలి

*భువనగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త*

జిల్లాలో ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్లో ప్రభుత్వ అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయన ఔషధ పరిశ్రమల్లో ఇటీవల చోటు చేసుకున్న ఘోర ప్రమాదాలు మానవ ప్రాణ నష్టం కలిగించాయని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణకు చేపట్టవలసిన చర్యలపై సమీక్షి ంచారు. మొదటి దశలో పరిశ్రమల తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం భద్రత విషయంలో రాజీ పడదని అన్నారు. ఫ్యాక్టరీలలో డ్రైర్లు, రియాక్టర్లు, పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత వాల్యూ లు వంటివి కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. కార్మికులకు నిరంతరం భద్రతా శిక్షణా కార్యక్రమాలు మరియు మాక్ డ్రిల్స్ నిర్వహించాలని,. కార్మికుల ప్రాణ ,భద్రత ప్రభ్నుత్వ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీదేవి, అగ్ని మాపక అధికారి మధుసూదన్ రావు,పరిశ్రమల ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నానో యూరియా, డీఏపీ వినియోగం రైతులకు అవగాహన

*బీబీనగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రాయరావుపేట గ్రామంలో నానో యూరియా, డీఏపి వాడకంపై వ్యవసాయ అధికారి సిహెచ్. పద్మ రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు నానో యూరియా నానో డిఏపి పంట దిగుబడి పెంచడంతోపాటు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తాయని అన్నారు. అంతేకాకుండా రైతులకు ఖర్చు తగ్గడంతో పాటు పడ్డదిగుబడి ఎక్కువగా వస్తుందని తెలిపారు. రైతులందరూ పర్యావరణం పర్యావరణ క్షేమం కోసం వారి ఆర్థిక ఉన్నతికి నానో యూరియా, నానో డిఏపి వాడాల్సిందిగా కోరారు. పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి ఉదయ్ కిరణ్ రైతులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వేదికగా రియల్టర్ల వార్

**వాట్సాప్ గ్రూపుల్లో కబ్జాలు చేసారంటు పోస్టులు**

**తప్పుడు ప్రచారం అంటూ ప్రత్యర్థుల పోస్టులు**



వరంగల్ క్రైం ఆగస్టు19 ప్రభాతవార్త

ఖిలా వరంగల్ మండలం వసంతపూర్ శివారు సర్వే నెంబర్ 109, 110లో 5 ఎకరాల భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారంటు సోమ మంగళవారం సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చక్కర్లు కొట్టాయి. ధర్మారంకు చెందిన బాయకాని రంజిత్, ఎంఎ జబ్బార్, బొల్లం ప్రతాప్ లు డబుల్ రిజిస్ట్రేషన్స్ చేసుకున్నారని గన్నేపల్లి కోటేశ్వర్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గతంలో గన్నేపల్లి కోటేశ్వర్ తో కలిసి వ్యాపారం చేసిన జబ్బార్, తనకి తెలియకుండా మోస పూరితంగా తమ భూమిని పలువురికి రిజిస్ట్రేషన్ చేశాడని ఆరోపించారు. తనకి పట్టా పుస్తకం ఉండగానే ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసారని రియల్ ఎస్టేట్ వ్యాపారి జబ్బార్ పై ఆరోపణలు చేశారు. ఆరు సంవత్సరాల నుండి వ్యాపారి జబ్బర్, గన్నేపల్లి కోటేశ్వర్ ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోసపూరిత రిజిస్ట్రేషన్లు చేసిన జబ్బర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరాడు. తప్పుడు ఆరోపణలుతనపై కబ్జాల పేరుతో గన్నేపల్లి కోటేశ్వర్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని రియల్ ఎస్టేట్ వ్యాపారి జబ్బర్ మీడియా సమావేశం నిర్వహించి కౌంటర్ సమాధానం ఇచ్చారు. కోటేశ్వర్, తో కలిసి భాగస్వామ్యులుగా ఖిలా వరంగల్ మండలం వసంతపూర్ శివారులో 5 ఎకరాల భూమి కొనుగోలు చేసిన మాట వాస్తవమే అని అన్నారు. వ్యాపారంలో భాగంగా బొల్లం ప్రతాప్ అనే వ్యక్తికి కొనుగోలు కోసం అగ్రిమెంట్ చేసుకున్నాంమని 5 ఎకరాలలో 2.5 ఎకరాలు తనవంతు అగ్రిమెంట్ ప్రకారం బొల్లం ప్రతాప్ కి రిజిస్ట్రేషన్ చేశానని తెలిపారు. మిగతా 2.5 ఎకరా భూమి కోటేశ్వర్ బొల్లం ప్రతాప్ కి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా, అధిక డబ్బు ఆశించటంతో కోటేశ్వర్ బొల్లం ప్రతాప్ కు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందులకు గురి చేశాడని అన్నారు. కోటేశ్వర్ కి నాకు ఎలాంటి లావాదేవీలు లేవని కోటేశ్వర్ చేసిన డబుల్ రిజిస్ట్రేషన్ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు. తన తప్పును కప్పి పుచ్చుకోడానికి నాపై నిందలు మోపిన కోటేశ్వర్ పై పూర్తి ఆధారాలతో పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

## వరంగల్ వార్త



## మండల స్థాయి కృత్యమేళా కు విశేష స్పందన

ప్రభాత వార్త ఎల్కతుర్తీ



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం మండల స్థాయి కృత్యమేళా ప్రదర్శనను నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి ఎన్. విజయ్ కుమార్ హాజరై మేళను ప్రారంభించారు. ఈ మేళాకు మండల పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వివిధ రకాల బోధానోపకరణాలను కృత్యమేళా లో ప్రదర్శించారు. మేళా ను మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ తో పాటుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దుర్గ భవాని, ఎల్ మనోహర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై మేళా ను తిలకించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ బోధనను సులభతరం చేసే విధంగా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించడానికి కృత్యాధార బోధన తోడ్పడుతుందని అన్నారు. కృత్య నమూనాలు ప్రదర్శించడానికి ఈ టి ఎల్ ఎం మేళా నిర్వహణ దోహద పడతాయని అన్నారు. మండల స్థాయి మేళా లో ప్రదర్శించిన ఉత్తమమైన పది నమూనాలను ఎంపిక చేసి జిల్లా స్థాయి టి ఎల్ ఎం మేలాకు పంపించడం జరుగుతుందని వారన్నారు కృత్యా నమూనాలు ఎంపికకు న్యాయ నిర్ణేతలుగా శ్రీనివాస్ రెడ్డి కుమారస్వామి వాణి వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సి ఆర్ పి లు రాజు రవి కుమార్ సుమన్ ఎం ఆర్ సి సిబ్బంది సురేష్ నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘంల కు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

**బీజేపీ మండలపార్టీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ...సహకార సంఘాల కు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గ్రామాలలో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసిల ఎన్నికలతోపాటు గొర్రెలు, మేకల పెంపకం దార్ల సహకార సంఘాల (సొసైటీల) ఎన్నికలు గడువు దాటిపోయి సంవత్సరాలు గ దుస్తున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించలేక పోవడం సిగ్గుచేటు అని వెంటనే ఎన్నికలను నిర్వహించక పోతే సమస్యలు తలెత్తి గ్రామ సొసైటీలు కుంటుపడుతాయని అన్నారు గొర్ల కాపరుల కు సహకార సంఘాల ద్వారా గ్రామాలలోఎన్నికలు జరుపుతే పశు సంపద పెరిగే అభివృద్ధికి దోహదాలు ఏర్పడుతాయని అన్నారు ప్రభుత్వం జీవాలకు నట్టల మందులు, వ్యాక్సిన్ల నీటి తొట్టీల కు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా వార్త దినపత్రికతో అన్నారు.

## సీఎం ఓ ఎస్ డి పర్యటన గ్రామాల్లో అభివృద్ధిపై సమీక్ష సమావేశం

భీమదేవరపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త,:

మండల పరిధిలోని గ్రామాలలో సీఎం ఓ ఎస్ డి శ్రీనివాస్ రెడ్డిసుడిగాలి పర్యటన చేశారు. మంగళవారం రోజున ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామ్ నగర్, రంగయ్య పల్లె, రత్నగిరి వంగర మాణిక్య పూర్ గాంధీ నగర్ విశ్వనాథ కాలనీ కొప్పూర్ కొత్తపల్లి సాయి నగర్ బొల్లోనిపల్లి, గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సమీక్ష సమావేశం గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసి తాగునీటి సమస్య, సిసి రోడ్, డ్రైనేజ్ ఇలాంటి సమస్యలు, అభివృద్ధి పనులపై ఓ ఎస్ డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా మంత్రి కొండ సురేఖ జన్మదిన వేడుకలు

**పండ్లు స్వీట్లు పంపిణీ చేసిన కార్యకర్తలు.**

వరంగల్ బ్యూరో ఆగస్టు 19 ప్రభాతవార్త:



రాష్ట్ర అటవీ పర్యావర ణ దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు జన్మదిన వేడుకల ను మంగళవారం సీకేఎం కాలేజ్ లో కొండా యువసేన ప్రెసిడెంట్ వరంగల్ ఈస్ట్ యూత్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల వినోద్ ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి పండ్ల, స్వీట్లు పంపిణీ చేశారు. గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొండా అభిమానులు మంత్రి కొండ సురేఖ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తోట హరీష్ పాల్గొని మాట్లాడుతూ... మంత్రి కొండ సురేఖ మురళీధర్ లు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి, పేదలకు ఎప్పుడు సేవ చేసేలా భగవంతుడు శక్తి నివ్వాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి గిరి పుష్ప, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి ,, 21, 38,41డివిజన్ ప్రెసిడెంట్స్ కొమ్ముల సందీప్, మంద సన్నీ, నలుగుంటి బొబ్బిలి, వరంగల్ ఈస్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హుస్సేన్, 20 వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేట్ గుర్రాల నాయకులు ఇనుగాల బాబు, నీలం మధు, నాగోతు మురళి, కుసుమ మురళి, మురుపట్ల సాయి , కొమ్ముల ప్రదీప్, పాషా, సర్వర్, సునీల్, ఎండి నవాజ్, శరత్, శ్రీధర్, చంటి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కొండ అభిమానులు పాల్గొన్నారు.

## ఆడవి పందిని తరలిస్తున్న ఇద్దరి వ్యక్తుల అరెస్ట్

రఘునాథపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :

వన్య ప్రాణి అయిన అడవి పందిని ఇద్దరు వ్యక్తులు పట్టుకుని తరలిస్తుండగా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలో కానిస్టేబుల్ యుగేందర్, సాయికుమార్లు పెట్రోలింగ్ చేస్తుండగా టోల్ గేట్ సమీపంలోని గుట్టల నుండి ఇద్దరు వ్యక్తులు పందిని పట్టుకొని మండలకేంద్రంగా మీదుగా తరలిస్తుండగా వారిని గుర్తించి పందితోపాటు వారిని ఆదుపులోకి తీసుకొని పారెస్టు రేంజి ఆఫీసర్ కొండర్రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ శోభరాణి, బీట్ ఆపీసర్ రమేష్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా పారెస్టు ఆధికారులు మాట్లాడుతూ వన్యప్రాణులను పట్టుకొని హింసించినా, చంపినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలపై విజ్ఞప్తి

**వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీని కలిసిన ఆర్ఎస్ఎస్ వరంగల్ జిల్లా కమిటీ**

వరంగల్ క్రైం ఆగస్టు19 ప్రభాతవార్త

వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ ని, రాష్ట్రీయ హిందూ పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మడిపెల్లి నాగరాజు గౌడ్ మంగళవారం కలిసారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సజావుగా నిర్వహించాలని ప్రత్యేకమైన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గణపతి నవరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్ పట్టణంలో అనేక భక్తులు వినాయక ఉత్సవ కమిటీలు స్థాపించి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మండపాల వద్ద భద్రతా చర్యలు, పర్మిషన్ల జారీ ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చూడాలని, అలాగే ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు డీసీపీని కోరారు. మండపాల నిర్వహణపై అవగాహన కలిగిస్తూ వివిధ ప్రభుత్వ విభాగాల సమన్వయంతో సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కోలా శివరామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు గోగికర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైస్‌మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీచేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రైస్‌మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని, లేనిచో చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. ఖరీఫ్, రబీ 2024-25 సీఎంఆర్ డెలివరీ, రాబోవు ఖరీఫ్ 2025-26 సంసిద్ధత తదితర అంశాలపైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సంబందిత జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యాలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలన్నారు. లేనిచో చర్యలు తప్పవన్నారు. ఖరీఫ్ (వానాకాలం) 2024-25 సీజన్‌కు సంబంధించి 18,055 మెట్రిక్ టన్నులు ఇంకా డెలివరీ చేయాల్సి ఉందనీ, అలాగే రబీ (యాసంగి) 2024-25 సీజన్‌కు సంబంధించి 80,095 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందన్నారు. రైస్ మిల్లర్ యజమానులు, సివిల్ సప్లై అధికారులు సమన్వయంగా పనిచేసి టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రాబోవు ఖరీఫ్ 2025-26 సంసిద్ధతపై సమీక్షిస్తూ వరి ధాన్యం కొనుగుళ్ళ అంచనాలకు తగినట్లుగా అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని, సరిపడా గొనెసంచులు, తేమ కొలిచే యంత్రాలు, టార్పలిన్లు, తదితరాల డిమాండుకు తగినంతగా సమకూర్చుకోవాలని అధికారులను కోరారు. ధాన్యం అంచనాలకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, సివిల్ సప్లై అధికారులు, డీఆర్‌డీవో, డీసీఓ డీఎంఓ, ఎస్‌డబ్ల్యుసి మేనేజర్, ఎఫ్‌సిఐ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## సాతి స్కీంపై అధికారులతో సమీక్ష

**- సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్**

జనగామ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :




సాతి స్కీంపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించినట్లు జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్ తెలిపారు. జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ వాళ్లు రూపొందించిన సాతి స్కీంపై జిల్లా అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సాతి స్కీం వలన 18సంవత్సరాలలోపు ఉన్న బాలబాలికలకు ఆధార్ కార్డు ఇప్పించడం జరుగుతుందని, ముఖ్యంగా స్లమ్స్ ఏరియాలో, రైల్వేస్టేషన్ వద్ద తల్లిదండ్రులు లేని పిల్లలు, నిరక్షరాస్యత వలన అవగాహన లేని పిల్లలకు, అనాధ ఆశ్రమంలో ఉన్న పిల్లలకు, తప్పిపోయి ఉన్నా పిల్లలకు చదువును, ప్రభుత్వంఇచ్చే పథకాలకు వారు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈఆధార్ కార్డు ఇప్పించటం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల తహసీల్దార్‌లు, డిఎంహెచ్ఓ, డిఇఓ, పోలీస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, డిసిపిఓ, చిల్డ్రన్స్ హోమ్ సూపర్డెంట్లు ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

బచ్చన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విస్ మాండ్ డాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుత్రామే రమేష్. ఉపాధ్యక్షులు రాపల్లి సదానందం. కార్యదర్శి నీల కుమారస్వామి. ఆర్గనైజర్ మచ్చ సతీష్ కుమార్. గౌరవ అధ్యక్షులు రాపెల్లి శాంతయ్య. సభ్యులు మంగళపల్లి నరసింహులు. కర్రే నరేష్. రాపల్లి శివ, వేముల గణేష్, గొల్లపల్లి సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీని కాపాడుకోవాలి

రఘునాథపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :




సాంప్రదాయ పద్ధతిలోని ఫోటోగ్రఫీ కాపాడుకొని ముందుకు వెళ్తూ ఆర్థికంగా ఎదగాలని మండల ఫోటోగ్రాఫర్ల గౌరవ అధ్యక్షులు వై.కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు ఇట్టబోయిన వెంకటేష్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్వస్ మండే డాగురెకు చిత్రపటానికి ఆయన పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ఐక్యతతోనే సమస్యలు పరిష్కరించుకోగలరని ఆర్థికంగా బలపేతం కాగలమని తెలిపారు. నూతన వధూవరులకు అనుగుణంగా ఫోటోగ్రఫీ మెలుకువలు పాటించాలని సూచించారు. మండల్ ఫోటోగ్రఫీ యూనియన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ కొన్నె సతీష్‌కుమార్, ఉపాధ్యక్షులు ఉపేందర్, మండల ఫోటోగ్రాఫర్లు గంద్ర నవీన్, శరత్, గందెప్రదీప్, బిర్రు సతీష్, ముసిపట్ల కిషోర్‌కుమార్, ప్రశాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి దాతల కృషి

బచ్చన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :




ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి దాతలు కృషి చేయాలని బచ్చన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకట్ రెడ్డి అన్నారు. బచ్చన్నపేట జడ్పీఎస్ఎస్‌లో పాఠశాల పూర్వ విద్యార్థులు రైల్వే డిపార్ట్మెంట్‌కు చెందిన కోడూరు శ్రీనివాసచారి, రిటైర్డ్ టీచర్ దాసారము బాలయ్య, రేషన్ డీలర్ కొత్తపల్లి రాజమౌళి, హైదరాబాద్ వాస్తవ్యులు కండ్లకుంట అనంత చార్యులు తాము చదువుకున్న పాఠశాలపై అభిమానంతో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి విద్యలో విద్యార్థులను ప్రోత్సహించడానికి, పాఠశాలలోని చదువుతున్నా 120మంది విద్యార్థులకు మొత్తం రూ.40వేల విలువైన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి మాట్లాడారు. అనంతరం దాతలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో చైర్‌పర్సన్ లత, స్టాఫ్ సెక్రటరి లక్ష్మీనర్సమ్మ, పీడీ జ్యోతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జనగామ వార్త



## బుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన పూజ

చిల్పూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకుని శ్రీస్వామివారికి అష్టదళ పాదపద్మారాధన పూజను 108 బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు పూజలు నిర్వహించారు. అదేవిధంగా వివిధ గ్రామాలనుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు జి.రమేష్, వి.వెంకటేశ్వర్లు, అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న విజయ్ కుమార్

రఘునాథపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :



అతడు నిరుపేద కుటుంబంలో పుట్టినా... పట్టు వదలకుండా కష్టపడి డాక్టరేట్ పొందాడు. ఈసందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఘనమైన కన్వొకేషన్ సభలో కరతాళధ్వనుల నడుమ డా.టి. విజయ్‌కుమార్ తన పిహెచ్‌డీ పట్టాను స్వీకరించారు. జనగాం జిల్లా రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికులు తోకల వెంకటయ్య-సరోజన దంపతుల కుమారుడు విజయ్‌కుమార్‌కు ఇది కేవలం ఒక డిగ్రీ మాత్రమే కాదు - పేదరికం నుంచి పట్టుదలతో శిఖరాగ్రాన్ని అధిరోహించిన అసాధారణ విజయగాథ. బాల్యం నుంచే కష్టాలు ఆయన జీవిత భాగస్వాములుగా మారాయి. తిండిలేని రోజులు, నిద్రలేని రాత్రులు, చదువుకోసం ప్రతిరోజూ ఆరు కిలోమీటర్లు నడక.. ఇవన్నీ విజయ్‌కుమార్ విద్యామార్గంలో ఎదురైన అడ్డంకులు. ఆర్థిక సమస్యలు, సామాజిక అడ్డంకులు, వివక్ష - ఈ అన్నింటినీ అధిగమిస్తూ, విద్యే తన జీవితాన్ని మార్చే మార్గమని నమ్మి ముందుకు సాగారు. తన పట్టుదలతో యూజీసీ నెట్ (జేఆర్ఎఫ్)తో పాటు టీఎస్‌సెట్ అర్హత సాధించారు. తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి ఎం.కాం పూర్తిచేసి, తరువాత ఎంబీఏ పొందారు. ప్రస్తుతం ఒస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగంలో పార్ట్‌టైమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. తన కుటుంబంలోనే కాదు, మొత్తం గ్రామంలో మొదటి గ్రాడ్యుయేట్‌గా, మొదటి డాక్టరేట్ పట్టభద్రుడిగా నిలవడం ఆయన కృషి గొప్పతనాన్ని చాటింది. ఆయన విజయగాథ పల్లెటూరి విద్యార్థులకు ఆశాకిరణంగా మారింది. డిగ్రీ స్వీకరించిన అనంతరం భావోద్వేగానికి లోనైన డా.విజయ్‌కుమార్ మాట్లాడుతూ -ఈ డాక్టరేట్ నా ఒక్కడిది కాదు. నన్ను ప్రోత్సహించిన ప్రతి చేయి, నన్ను నిలబెట్టిన ప్రతి మాట, నన్ను మోసిన ప్రతి ప్రార్థనకీ ఇది చెందింది. నా ప్రయాణం మరికొందరిని ప్రేరేపించాలని కోరుకుంటున్నాను" అన్నారు. కుర్చపల్లి మట్టిబాటల నుంచి ఒస్మానియా వేదిక వరకు వచ్చిన ఈ ప్రయాణం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు - పట్టుదల, నమ్మకం, విద్య శక్తి ఏ స్థాయికి తీసుకెళ్తుందో చూపించే ప్రేరణాత్మక గాథ.

# ఊరగండిని మాయం చేశారు

**వంద ఫీట్లు ఉన్న గండిని పది ఫీట్లకు కుదించిన అక్రమార్కులు**



నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో రియల్ఎస్టేట్ వ్యాపారులతో పాటు పెద్దమనుషులుగా చలామణి అవుతున్న కొందరు అక్రమార్కులు సాగునీటి కాల్వలు, గట్లను వదలడం లేదు. ఇష్టారాజ్యాంగా కబ్జాలకు పాల్పడుతూ దర్జాగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన నీటి కాల్వ అయిన ఒంటిమిట్ట కాల్వలను ఆక్రమించి ఇండ్లు నిర్మించుకున్న ఘనులు ఇప్పుడు కమ్మరికుంట కాల్వను సైతం ఆక్రమించారు. పట్టణంలోని పలు ఏరియాల నుంచి వరద నీటితో పాటు మురికి నీరు కమ్మరికుంట చెరువులోకి చేరుతుంది. ఆ చెరువు నీటి ప్రవాహం ఊరగండి కాల్వ ద్వారా పసునూరు, మున్నేరు వాగులకు చేరుతుంది. కాగా ఊరగండి కాల్వ వంద ఫీట్లు ఉండాల్సి ఉండగా గత పది సంవత్సరాల నుంచి ఈ కాల్వ ఇరువైపుల ఆక్రమణకు గురవుతుంది. ఈ కాల్వ ఆక్రమణపై రెండేళ్లుగా అధికారులకు ఫిర్యాదు అందినా పట్టించుకోవడం లేదు. ఈ ఊరగండి కాల్వ వ్యవసాయ మార్కెట్ రోడ్డు అవతలి వైపు నుంచి సర్వాపురం శివారు ద్వారకపేట పొలాలకు సాగునీరందిస్తుంది. పట్టణంలోని ఎగువ ప్రాంతం వరద నీరంతా రాజీవ్‌నగర్ కాలనీ మీదుగా వచ్చి కాల్వలో చేరుతుంది. పట్టణంలో భూముల ధరలు పెరగడంతో కాల్వను ఆక్రమణతో అంతరించిపోయింది. మార్కెట్ రెండో ద్వారం నుంచి ద్వారకపేట స్మశానవాటిక వరకు ఉండే కాల్వ బైపాస్ అవతలి వైపున ఓ వ్యక్తి సిమెంట్ పైపులు వేసి మట్టితో పూడ్చారు. మరో వ్యక్తి ఏకంగా షెడ్‌నే నిర్మించారు. దీంతో భారీ వర్షం కురిస్తే వరద నీరు రాజీవ్‌నగర్ కాలనీ వాసుల ఇండ్లల్లోకి చేరుతుంది. ఇప్పటికైనా అధికారులు సర్వే చేసి కాల్వలను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోకి ఆక్రమించుకున్న కాల్వను స్వాధీనం చేసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.




## నేడు వాహనాలకు వేలం పాట

నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త

నేడు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏఈఎస్ మురళీధర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో ఉదయం 9 గంటలకు హాజరు కావలసి ఉంటుందని తెలిపారు.

## సఖి సెంటర్ సేవలపై మహిళలకు అవగాహన

ఖానాపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలంలోని బుధరావుపేట, రాగంపేట గ్రామలలో గ్రామ సమైక్య సంఘాల సభ్యులతో సఖి సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సఖి సెంటర్ కేసు వర్కర్ స్వప్న మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ వరంగల్ జిల్లా, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఈ సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తెలిపారు. మహిళలకు, పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళా హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుత సమాజంలో మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు మహిళల బాలికల హక్కులు చట్టాల గురించి ముఖ్యంగా గృహహింస చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ హర్షిత, సీసీ నూరిన్నిసా, వీవోఏ లత, రజిత,గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త



పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవ వేడు కలను నిర్వహించారు. ఫోటోగ్రాఫర్లు, ఫ్లెక్సీ షాపులు డిజైనింగ్ షాపులు, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాలకు చెందినవారు అందరూ స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి వేడుకలో పాల్గొన్నారు. మండలంలోని సీనియర్ ఫోటోగ్రాఫరైన సమ్మయ్య, చిలువేరు సుదర్శన్ లకు శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు. అధ్యక్షులు గిరగాని దుర్గేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాలవేసి, పతాకావిష్కరణ చేశారు. అనంతరం డాగురే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, ఫోటోగ్రాఫర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ అందరు ఫోటో రంగంలో ఉన్నవారు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఫోటోగ్రాఫి రాష్ట్ర సంఘం ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా పథకాన్ని వినియోగించుకొని మన కుటుంబాలకు భరోసాగా ఉండాలని అందరూ కుటుంబ భరోసా పథకంలో చేరాలని కోరారు. సాంప్రదాయ ఫోటో రంగం నుండి నూతన టెక్నాలజీ ఏఐకి మారాల్సిన అవసరం ఉందని దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసే శిక్షణ తరగతులలో శిక్షణ పొందాలని కోరారు. అనంతరం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గిరగాని దుర్గేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొంతి సంతోష్, కోశాధికారి సోమేశ్వర్, సహాయ కార్యదర్శి ఎస్ డి జావిద్, ప్రచార కార్యదర్శి బేతి కన్నయ్య, తాటికొండ శివ, ముఖ్య సలహాదారులు కుసుమ శంకర్, బేతి విశ్వ బంధు, బండారి సురేష్, అలంపల్లి నరేష్, సతీష్ రాజు, గిన్నరపూ అనిల్, అమ్మరాజు, కక్కెర్ల రంజిత్, దయ్యాల బాలరాజు, అంబాల బిక్షపతి, పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలంలోని చెరువు కొమ్ము తండ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంగళవారం పంపిణీ చేశారు గ్రామ నివాసి భుక్య విజయ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఖర్చులకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరైన 22 వేల రూపాయల చెక్కును బాధితునికి అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి రమాబాయి రాథోడ్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేకమైన పథకాలను పేద ప్రజలకు అనుగుణంగా అందిస్తుందన్నారు. మాజీ వార్డ్ మెంబర్ వస్రం నాయక్, జయ, బాబు, కృష్ణ రెడ్డి, భద్రమ్మ, శారద, శ్రీను, తుల్లు, కిషన్, ఈర్య నాయక్ లు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

ఖానాపురం, ఆగస్టు 19,ప్రభాతవార్త



ఫోటో వీడియో గ్రాఫర్ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తడుగుల స్వామి అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఖానాపురం మండల కేంద్రంలో వేడుకలను నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి సంఘం అధ్యక్షుడు స్వామి జండా ఎగరవేసి కేకు కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా దినదిన అభివృద్ధి చెందడంతో ఫోటో వీడియో గ్రాఫర్ వృత్తి కత్తి మీద స్వాముల మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యవసరరేత్యా ఫోటోగ్రాఫర్ కుటుంబాల జీవనం భారంగా మరిందని ప్రభుత్వం ఫోటోగ్రాఫర్ల కుటుంబాల కు ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని అన్నారు. ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రతి కుటుంబంలో చిన్ననాటి తీపి గుర్తులను, శుభకార్యాలకు ఫోటోలు తీసి వారి కుటుంబాల పరిస్థితి రోజురోజుకు ప్రశ్నార్థకంగా మారుతుందని ఇలాంటి పరిస్థితుల్లో ఫోటోగ్రాఫర్ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తోటి కుమార్ ఉపాధ్యక్షులు జాడి కిరణ్ కోశాధికారి కొలసాని రవి గౌరవాధ్యక్షులు భయ్యా శ్యామ్ సభ్యులు జాడి వెంకటేష్, కల్లెపురాజు ,షేక్ ఫరీద్, ఒర్సు రాజు, రాజేందర్ ,నాగరాజు, భానుతో శ్రీను,జాడి శ్రీను, దుర్గం సతీష్, ఆకాష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

నల్లబెల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగులుగా పారదర్శకంగా వ్యవహరిస్తూ ఉత్తమ సేవలందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆయా శాఖల ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా అవార్డులను ప్రకటించి గ్రహీతలకు అందజేసిం నల్లబెల్లి మండల తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో కార్యాలయంలో టైపిస్ట్‌గా పనిచేస్తున్న గంగాధర్‌లకు జిల్లా ఇంచార్జి మంత్రులు, కలెక్టర్‌ల చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవం రోజు సేవా అవార్డును అందించిన విషయం విధితమే మంగళవారం ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలకు ఘన సన్మాన కార్యక్రమం ఆ సంఘం జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసీల్దార్ ముప్పు కృష్ణతో పాటు ఎంపిడివో కార్యాలయంలోని టైపిస్ట్ గంగాధర్‌కు బట్టు సాంబయ్య శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వివిధ సంఘాల నాయకులు, మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి దార రవికుమార్, బూజకుంట్ల విష్ణు, బట్టు చంద్ర కిరణ్, పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని మండల ఫోటో అండ్ వీడియో గ్రఫి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మంద కార్తిక్‌గౌడ్ జెండా ఆవిష్కరణ, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సీనియర్ ఫోటో గ్రఫి సభ్యుడు పెండ్యాల ప్రభాకర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఫోటో, వీడియో గ్రాఫర్లు అంతా ఎల్లప్పుడు ఐక్యతను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి తడుగుల రాజు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు పుట్ట రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సంతోష్, మండల సభ్యులు దొంతి సతీష్, అమ్మరాజు, బాషబోయిన మహేష్, బిక్షపతి, జీవన్, రమేష్, వాల్‌సింగ్, ప్రశాంత్, ప్రేమ్‌నాయక్, అజేందర్, జీవన్, పోలు రాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సుల్తాన్ పూర్ గ్రామంలో బురదమయంగా రోడ్లు

**నాట్లు వేసి నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు**

**సానిటేషన్ లేక కంపు కొడుతున్న కాలనీలు**

**విద్యుత్ దీపాలు వెలగక చీకట్లో వీధులు**

**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**

రేగొండ ఆగస్టు 19 ప్రభాతవార్త :



మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లన్నీ బురద మయంగా మారాయి. సుల్తాన్ పూర్ నుండి వెంకటేశ్వర్ల పల్లి కి వెళ్లే దారి అడుగు వేస్తే బురదలో కూరుకు పోతుంది. దీంతో గ్రామ ప్రజలు మంగళవారం ఉదయం రోడ్లపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. గ్రామాన్ని పట్టించుకునే నాథుడే లేడని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి కి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. గోరికొత్తపల్లి మండలంలోని సుల్తాన్ పూర్ సానిటేషన్ అస్తవ్యస్తంగా మారింది. మురుగునీరు, వర్షపు నీరు ఎక్కడికక్కడికే నిలిచి కాలనీలన్నీ కంపు కొడుతున్నాయి. కనీసం ఫాగింగ్ చేయకపోవడంతో మురుగు కాల్వలో, గుంతల్లో ఈగలు దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వీధి దీపాలు లేక వీధులన్నీ చీకటి మయంగా మారుతున్నాయి. రాత్రి సమయంలో ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే బయటికి రావాలంటే చీకట్లో భయంగా ఉంటుందని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. రాత్రివేళలో చీకటి ఉండడంతో పాములకు కుక్కలకు, భయపడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై బురద లేకుండా చూడాలని, విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సానిటేషన్ పనులు చేసి, దోమలు ఈగలు రాకుండా ఫాగింగ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదుమార్క కమలాకర్ గ్రామస్తుడు**



సానిటేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శి కి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు. గ్రామంలో ఎక్కడి నీరు అక్కడే నిలిచి దోమలు ఈగలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో గ్రామంలో ప్రజలంతా రోగాల బారిన పడుతున్నారు. కనీసం కాలనీలలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు. ఫాగింగ్ చేయడం లేదు. గ్రామంలో విద్యుత్ దీపాలు వెలగక చాలా రోజులవుతుంది. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలి. మా గ్రామాన్ని అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. వెంటనే మా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

# రేగొండ నూతన ఎస్సైగా కే రాజేష్ బాధ్యతలు

రేగొండ ఆగస్టు 19 ప్రభాతవార్త :

రేగొండ మండల నూతన ఎస్సైగా కే రాజేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేసిన సందీప్ కుమార్ భూపాల్ పల్లి విఆర్ కు బదిలీ అయ్యారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐగా విధులు నిర్వహించిన కే రాజేష్ బదిలీపై రేగొండకు వచ్చారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే ఆదేశాల మేరకు మంగళవారం రేగొండలో బాధ్యతలు స్వీకరించారు. ఈ



సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పనిచేస్తానని అన్నారు. ప్రజలు తనకు సహకరించాలని కోరారు. నేరాల నియంత్రణలో ఎవరిని ఉపేక్షి ంచేది లేదని తెలిపారు.

# బెల్ట్ షాపులో కొన్న లైట్ బీర్ కల్తీ

**అనారోగ్యానికి గురైన బాగిర్తి పేటకు చెందిన వ్యక్తి**

**న్యాయం చేయాలంటూ బాధితుల ఆందోళణ**

**స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

రేగొండ ఆగస్టు 19 ప్రభాతవార్త :



మండలంలోని బాగిర్తి పేట గ్రామంలో ఓ బెల్ట్ షాపులో లైట్ బీర్ తాగిన వ్యక్తి అనారోగ్యానికి గురయ్యాడు. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని బాగిర్తి పేట గ్రామానికి చెందిన దుగ్యాల స్వామి అదే గ్రామంలోని శ్రీపతి సంతోష్ బెల్ట్ షాపులో లైట్ బీర్ కొనుగోలు చేశాడు. బీరును చూడకుండా గిలాసలో పోసుకొని తాగినట్లు బాధితుడు స్వామి తెలిపారు. కొద్దిసేపటి తర్వాత వాంతులు విరోచనాలు కావడంతో బీర్లు పరిశీలించడంతో అందులో చెత్తాచెదారం ఉన్నట్లు బాధితుడు తెలిపాడు. ఈ విషయమై శ్రీపతి సంతోషం దగ్గరికి బాధితుడు వెళ్లి విషయం అడగగా నాకేం తెలియదు రేగొండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వైన్ షాపులో తీసుకొచ్చినట్లు తెలిపారు. అక్కడికే వెళ్ళమని బెల్ట్ షాప్ యజమాని శ్రీపతి సంతోష్ తెలిపినట్లు బాధితుడు స్వామి పేర్కొన్నారు. ఈ విషయమై బాధితుడు స్వామి మండల కేంద్రంలోని వైన్ షాప్ ఎదుట ఆందోళన చేపట్టాడు. వైన్ షాపులో పనిచేస్తున్న వర్కర్లు స్వామి పై దాడి చేసేందుకు ప్రయత్నించగా అక్కడి నుండి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు. రేగొండ మండల కేంద్రంలో మూడు వైన్ షాపులు ఉండగా సిండికేట్ గా మారి ఎక్కువ ధరకు మద్యాన్ని అమ్ముతున్నారని మరో బాధితుడు ఆందోళన వ్యక్తం చేశాడు. సాయంత్రం ఏడు గంటలకే వైన్ షాపును బంద్ చేసి బెల్ట్ షాపులకు మద్యాన్ని విక్రయిస్తూ ఎక్కువ ధరకు అమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు వైన్ షాపులో గాను ఒక వైన్ షాపులోనే రిటైల్ గా అమ్ముతూ, మిగతా రెండు వైన్ షాపుల్లో హోల్సేల్ గా బెల్ట్ షాపులకు ఎక్కువ ధరకు మధ్యాన్ని అమ్ముతూ వైన్ షాప్ యజమానులు కోట్లు గడిస్తున్నారని బాధితులు తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా మద్యాన్ని అముతూ, ఎక్కువ ధరకు మద్యాన్ని విక్రయిస్తూ మద్యం బాబుల జేబులను గుల్ల చేస్తున్నారని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక వైన్ షాపుల్లో మద్యం కల్తీ అవుతుందని, బీర్లు కల్తీ అవుతున్నాయని మండలంలో చర్చ జరుగుతుంది. వైన్ షాపులో యజమానులపై పోలీసులు గాని, ఎక్సైజ్ అధికారులు గానీ, అధికార పార్టీ నేతలు గాని పట్టించుకోవడంలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైన్ షాప్ యజమాలపై చర్యలు తీసుకొని, కల్తీ మద్యాన్ని, బీర్లను అరికట్టి, అధిక ధరలకు మద్యాన్ని అమ్మకుండా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కల్తీ బీర్ ను అమ్మిన వారిపై చర్య తీసుకుని, బాధితుడు స్వామికి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బిజెపి నాయకులపై దాడి చేస్తే సహించేది లేదు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషి ధర్ రెడ్డి**

చిట్యాల, ఆగస్టు 19 ప్రభాతవార్త :



బిజెపి నాయకుల, కార్యకర్తలపై అక్రమంగా దాడులు చేస్తే సహించేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిషి ధర్ రెడ్డి హెచ్చరించారు. మండలంలోని కాల్వపల్లి గ్రామానికి బిజెపి నాయకుడు చెందిన పంచిక మహేష్ యాదవ్ పై కొంతమంది వ్యక్తులు దాడి చేసి న సంఘటన తెలిసిందే, విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు, పార్టీ నాయకులతో కలిసి పంచిక మహేష్ ను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకుడు, అతని కుటుంబ సభ్యులపై భౌతిక దాడులు చేయడం అవివేకమన్నారు. పార్టీకి లభిస్తున్న ఆదరణ, వ్యక్తిగత కక్షలను దృష్టిలో పెట్టుకొని దాడులకు ఉపక్రమించినట్లు తెలుస్తుందని అన్నారు. ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూసుకోవాలని, లేదంటే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవికుమార్, చిట్యాల, టేకుమట్ల మండలాల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, నాగరాజు గౌడ్, జిల్లా కార్యదర్శి సుదగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ చారి, బిస్కుల రవి, ఎర్ర రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

చిట్యాల, ఆగస్టు 19 ప్రభాతవార్త:



మండలం కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో బుర్ర రాజయ్య గౌడ్ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి కిరణ్ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ సీనియర్ నాయకులు చెక్క నరసయ్య రేగొండ మండలం ఉపాధ్యక్షులు శివ కృష్ణ ,సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పరామర్శించి ఓదార్చారు, మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

రేగొండ ఆగస్టు 19 ప్రభాతవార్త :

ఇటీవల అనారోగ్యంతో ఉండు చెందిన మృతురాలి కుటుంబాన్ని పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్ పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన తాళ్ల పెల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, ఆమె ఓదార్చారు. ఆమె కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు మైస బిక్షపతి, మాడగాని నరేష్, ప్రశాంత్ గౌడ్, మాడగాని సురేష్, సారయ్య మాడగాని, సదయ్య, గుండెబోయిన కనకయ్య, రమణ చారి, గుంటోజు కిషన్ చారి, శీలమంతుల నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కుపాదం

**-గంజాయిని పట్టుకున్న పోలీసులను అభినందించిన**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ ప్రతినిధి/నెల్లికుదురు,ప్రభాతవార్త:

మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మొపుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మంగళవారం జిల్లాలోని నెల్లికుదురులోని రామకృష్ణ క్రాస్‌రోడ్ వద్ద నెల్లికుదురు పి.ఎస్ పోలీసులు ఉదయం 6.30గంటలకు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి వారికి అనుమానాస్పదంగా కనపడడంతో



అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద 1.4కేజీల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించడం జరిగిందని దాని విలువ 70వేల వరకు ఉంటుందన్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా చుట్టుప్రక్కల గ్రామాల్లోని వ్యక్తులకు 100గ్రాముల చొప్పున పాకెట్‌లుగా చేసి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడన్నారు. కొడకండ్ల మండలం రేగుల గ్రామానికి చెందిన కేలోతు చందా/చందులాల్ తన చిన్నకొడుకు నవీన్‌తో కలసి రాజమండ్రిలో గుర్తుతెలియని వ్యక్తుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయించడానికి తీసుకొచ్చినట్లు తెలిపారు. దీంతో వారిని పట్టుకొని కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు. జిల్లాలో ఎవరైనా గంజాయి/ఇతర మాదక ద్రవ్యాల సాగు, సరఫరా చేసినా జిల్లా పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**-ఏఈ సుమన్**

బయ్యారం,ఆగస్టు19,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా రైతులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని బయ్యారం విద్యుత్‌శాఖ ఏఈ సుమన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్వీచ్‌లు తాకవద్దన్నారు. విద్యుత్‌స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, ఎలక్ట్రిక్ తీగెలను తాకవద్దన్నారు. ఇళ్లలోని తడినేలపై ఎలక్ట్రిక్ ఎలక్ట్రిక్ తీగెలు పరుచవద్దన్నారు. బట్టలు ఆరవేసే జెవైరు దండెము విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉందని ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలన్నారు. పిల్లలు ఎలక్ట్రిక్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఆడకుండా చూడాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ తీగెలు పడిఉంటే 1912నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. స్థంభం నుండి ఇంట్లోకి వచ్చే విద్యుత్ తీగె ఇంటిముందు రేకులకు గాని, దండెములకు గాని తాకకుండా చూసుకోవాలన్నారు. ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ ఉండేలా చూసుకోవాలని, నాణ్యమైన ప్లగ్గులను ఉపయోగించాలన్నారు. సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడడం వలన షాక్‌కు గురయ్యే ప్రమాధం ఉందని చార్జింగ్ బంద్‌చేసి మాట్లాడాలన్నారు. ఎవరికైనా పొరపాటును విద్యుత్ షాక్ సంభవిస్తే రక్షించాలన్న ఆతృతతో వారిని తాకకుండా కర్ర, ప్లాస్టిక్ వస్తువులతో తీగెలను దూరంగా జరుపాలన్నారు. రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకోకుండా అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్‌తో పనులు చేయించుకోవాలని కంటికి కనపడని విద్యుత్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**-మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు**

బయ్యారం,ఆగస్టు19,ప్రభాతవార్త:

యూరియా బ్లాక్ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు మండల తహశీల్దారు నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్‌శాఖ, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో మంగళవారం మండలంలోని ఎరువులు, పురుగు మందుల షాపు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు, సొసైటికి చెందిన వారు ప్రతి రోజు తప్పనిసరిగా షాప్‌లోని స్టాక్‌కు సంబందిత ముగింపు నిల్వ వివరాలు పంపించాలని, యూరియా అమ్మకంలో రైతులతో జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. యూరియా అమ్మకంలో తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారానే విక్రయించాలని, మండల రైతులకు మాత్రమే అమ్మకాలు జరుపాలని, యూరియా స్టాక్ ఉన్న ప్రతి యజమాని అమ్మకాలు జరుపాలని, అధిక ధరలకు యూరియా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేసమయంలో యూరియా బదులుగా నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిఐ రవికుమార్, ఫర్టిలైజర్స్ సంఘం అధ్యక్షులు సూరం సుధాకర్‌రెడ్డి, సొసైటి సీఈవో, షాపుల యజమానులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫి దినోత్సవం

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు19,ప్రభాతవార్త:



ప్రపంచ ఫొటోగ్రాఫి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలను స్థానిక లయన్స్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వీరన్న మాట్లాడుతూ కాలగర్భంలో కలసిపోయిన ఏ చరిత్రకైనా చాయాచిత్రాలే సాక్ష్యంగా నిలుస్తాయన్నారు. లక్షలాది వ్యాఖ్యలకు ఒక ఫొటో ద్వారా ఆలోచనలను కలిగిస్తుందన్నారు. ఫొటోగ్రాఫర్స్‌ను గౌరవించడం క్లబ్ గర్వంగా భావిస్తుందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్ జిల్లెలమూడి మురళీమోహన్, సీనియర్ ఫొటోగ్రాఫర్ చుక్కల పరమేశ్వర్‌లను ఘనంగా సన్మానించారు. క్లబ్ సెక్రటరీ పర్కాల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్, క్యాబినెట్ సభ్యులు వెంకటేశ్వర్లు, సీనియర్ క్లబ్ బాధ్యులు రవిచందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, రంజిత్‌రెడ్డి, సనాతనాచారి, సిద్దార్ధ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**-గుగులోతు కిషన్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు19,ప్రభాతవార్త:



ఆదివాసిలపై దౌర్జన్య కాండను నిరసిస్తూ ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలని, మావోయిస్టులతో శాంతిచర్చలు జరుపాలని కోరుతూ ఈ నెల 24న హన్మకొం డలోని అంబేద్కర్ భవన్ వద్ద జరిగే రాష్ట్రసభను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేధిక రాష్ట్ర కోకన్వీనర్ గుగులోతు కిషన్‌నాయక్ కోరారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులతో కలసి సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా దట్టమైన అడవుల్లో అడవితల్లిని నమ్ముకొని జీవిస్తూ పర్యావరణం కాపాడుతూ సమాజానికి స్వేచ్ఛమైన గాలిని అందిస్తున్న ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం మోడీ, అమిత్‌షాలు దండకారణ్యంలో ఉన్న 29రకాల ఖనిజ సంపదను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టెందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. మావోయిస్టుల అణిచివేత పేరుతో అనేకమంది ఆదివాసిలను వారి గ్రామాలపై దమనకాండ నిర్వహిస్తూ మహిళలపై అత్యాచారాలు చేయడం విడ్డూరకరం అన్నారు. వెంటనే కాల్పులను విరమించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆదివాసిలను రక్షించాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ని కాలరాయోద్దన్నారు. చిన్నచంద్రన్న, హలావత్ లింగన్న, దుడ్డెల రామ్మూర్తి, కొత్తపల్లి రవి, మైస శ్రీనివాస్, హరినాయక్, సామ పాపయ్య, సాయిలు, పాపన్న, ఉప్పలయ్య, గణేష్, ఉపేందర్, లింగన్న, వాహిద్, మోష, పెద్దచంద్రన్న, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## అతిథి ఉపాధ్యాయ పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం

బయ్యారం,ఆగస్టు19.ప్రభాతవార్త:



మండలంలోని కేజీబివి పాఠశాలలో అతిథి ఉపాద్యాయ సిఆర్టి ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించుటకు ఆసక్తిగల మహిళా ఉపాద్యాయుల నుండి ధరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల ఎంఈవో దేవేంద్రచారి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆసక్తి గల వారు ఆగస్టు 21వ తేదీ సాయంత్రం లోపు ధరఖాస్తులు అందజేయాలన్నారు. ధరఖాస్తు దారులు మహబూబాబాద్ జిల్లా నివాసి అయి ఉండాలని, డిగ్రీ బి.ఏలో ఇంగ్లీష్ మెయిన్ సబ్జెక్టు కలిగి ఉండాలని/ఎం.ఏ ఇంగ్లీష్, బి.ఎడ్‌లో మెథడాలజి ఇంగ్లీష్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. కేజీబీవి నియమావళి ప్రకారం రోటేషన్ పద్ధతిలో నైట్ డ్యూటీ చేయాల్సి ఉంటుందని నెలకు రూ.18వేల వేతనం ఉంటుందని తెలిపారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బయ్యారం,ఆగస్టు19,ప్రభాతవార్త:



బంగాళఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని బిజెపి మండల పార్టీ కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ భారీవర్షాల కారణంగా ఎక్కడ చూసినా నీటితో దర్శనమిస్తుందని, అత్యవసరమైతే తప్పా బయటకు రావోద్దన్నారు. వర్షాల వలన విద్యుత్ స్థంభాలకు విద్యుత్ ప్రవహించే అవకాశం ఉందని వాటికి దూరంగా ఉండాలని, తడిసిన చేతులతో స్వీచ్‌బోర్డులను తాకరాదన్నారు. వర్షాల వల్ల పిడుగులు పడే అవకాశం ఉన్నందున బయటి ప్రదేశాల్లో తిరుగవద్దని, చెట్లకు దూరంగా ఉండాలన్నారు. వర్షాలతో ఇబ్బందులు పడే వారికి బిజెపి పార్టీ కార్యకర్తలు సహాకారాన్ని అందించాలన్నారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలను ఇళ్లలోంచి బయటకు పంపకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి

గార్ల,ఆగస్టు19,ప్రభాతవార్త:



మండలం లోని పిన్నిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుగులోతు మేఘన(17) ఈ నెల 10న ఆత్మహత్యకు పాల్పడగా ఖమ్మంలోని ఒ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మరణించింది. మృతురాలి సొదరుడు గుగులోతు వెంకటేష్ కథనం ప్రకారం గత పదేండ్ల క్రితం మేఘన తండ్రి, రెండేళ్ల క్రితం తల్లి చనిపోవడంతో అప్పటి నుండి మానసికంగా కృంగిపోయి అమ్మనాన్నలను గుర్తుచేసుకుంటూ ఒంటరిగా బాధపడేదన్నారు. ఇటీవల రాఖి పండుగకు తన బాబాయి కొడుకులకు రాఖి కట్టి అనంరతం ఇంట్లో ఎవరు లేని సమయంలో బాత్రూం క్లీనింగ్ చేసే యాసిడ్ తాగడంతో స్థానిక గార్ల ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని ఈ క్రమంలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. మృతురాలి సొదరుని పిర్యాదు మేరకు గార్ల పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేస్తాం

**మండలంలో ఓ ఫర్టిలైజర్‌షాపు**

**లైసెన్సు రద్దు**

**సహాయ వ్యవసాయ సంచాలకులు**

**మహాబాద్ శ్రీనివాస్‌రావు**

నెల్లికుదురు,ఆగష్టు 19, ప్రభాతవార్త

పర్టిలైజర్ షాపుల్లో రైతులకు ఫర్టిలైజర్‌ను అధిక ధరలకు విక్రయిస్తే ఫర్టిలైజర్ షాపుల లైసెన్సులు రద్దుచేస్తామని స్ధానిక మండల వ్యవసాయ అధికారి ఎస్‌కె యాస్మీన్ ఫర్టిలైజర్ షాపుల నిర్వాహాకులను హెచ్చరించారు. మంగళవారం టాక్సుఫోర్సు టీం మండలంలోని వివిధ పర్టిలైజర్ షాపులను డిఎచ్‌ఎస్‌ఓ మరియన్న,స్ధానిక తహాశీల్దార్ చంద నరేష్‌లతో కలిసి పిఏసిఎస్,ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను తనిఖీ నిర్వహించి అయా షాపుల్లో నిల్వ ఉన్న ఎరువులను,ఈ పాస్ మిషన్,స్టాక్ రిజిస్టర్‌తో సరిచూశారు.ఈ సందర్భంగా టీం అధికారులు మాట్లాడుతూ...డీలర్‌షాప్‌ల ముందు స్టాక్ బోర్డులు,ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులు అవసరం మేరకే యూరియాను వాడాలని,ఎక్కువ యూరియా వాడటంతో భూసారం దెబ్బతింటున్నందు,భూసారాన్ని ఏలాంటి హానీ



చేయని నానో యూరియాను రైతులు వాడుకోవడం భవిష్యత్ పంటల దిగుబడికి మంచిదన్నారు.కృత్రియ యూరియా కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.రైతులకు అవసరం మేరకు యూరియాను అందుబాటులో ఉంటుందని ఏలాంటి ఆందోళన చెందొద్దని సూచించారు.

**శరత్ పర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్సు లైసెన్సు రద్దుకై సిఫారస్ :**
**మండల వ్యవసాయ అధికారి ఎస్‌కె యాస్మీన్**

మండలంలోని ఆలేరు శివారు నర్సింహులగూడెం క్రాస్ వద్ద ఉన్నటువంటి శరత్ పర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్సు షాపును స్ధానిక మండల వ్యవసాయ అధికారి ఎస్‌కె యాస్మీన్ తనఖీ చేసిన అనంతరం మాట్లాడుతూ....సోమవారం సాయిత్రం శరత్ పర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్సుకు యూరియా లారీతో స్టాక్ వచ్చిందని,ఇట్టి యూరియాను మండల వ్యవసాయశాఖ ఏలాంటి సమాచారం ఇవ్వకుండ తానే స్వయంగా రైతులకు ఎమ్మార్పి ధరకంటే అధిక ధరలకు విక్రయించినట్లు రైతుల నుండి తమకు ఫిర్యాదు వచ్చినందున సంబంధిత ఫర్టిలైజర్ షాపు డీలర్ లైసెన్సు రద్దు చేయడానికి ఉన్నతాధికారులకు సిఫారస్ చేసినట్లు తెలుపారు.

**శరత్ పర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్సు లైసెన్సు రద్దు చేశాం :**
**సహాయ వ్యవసాయ సంచాలకులు**
**మహాబాద్ శ్రీనివాస్‌రావు**

మండలంలోని ఆలేరు శివారు నర్సింహులగూడెం క్రాస్ వద్ద ఉన్నటువంటి శరత్ పర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్సు షాపుకు తేది 18ఆగష్టు 2025 సోమవారంన స్పిక్ కంపెణి నుండి వచ్చిన 14.985 మెట్రిక్ టన్నుల (333) భస్తాల యూరియాను ఈ పాస్ మిన్లో నమోదు చేయకుండా,ఏలాంటి బిల్లులు ఇవ్వకుండ రైతులకు ఎమ్మార్పి ధరకంటే అధిక ధరకు అమ్మినందున సదర్ డీలర్ రిటైల్ ఎరువుల లైసెన్సును ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం,నిబంధనలు ఉల్లంఘించినందున క్లాస్ 31 అనుసరించి రిటైల్ ఎరువుల లైసెన్సును సస్పెండ్ చేసినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు మహాబాద్ శ్రీనివాస్‌రావు తెలిపారు.

## తొర్రూరు వార్త

## యూరియా కోసం సిపిఎం రాస్తారోకో

నెల్లికుదురు,ఆగష్టు 19, ప్రభాతవార్త



మండలంలో వివిధ గ్రామాల్లో మరియు మండల కేంద్రంలో వున్న రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందిందని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు అన్నారు. రైతాంగం వరి మొక్కజొన్న పత్తి రకరకాల పంటలు వేసుకొని యూరియా కోసం రైతాంగం అనేక అవస్థలు పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం నిమ్మకు నిరేత్తినట్లు లేదనట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు రెండు గ్రామాలకు కలిపి ఒక్కొక్క లారీ చొప్పున యూరియా బస్తాలు వస్తే రైతలకు న్యాయం జరుగుతుందని అన్నారు ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూక్య బిక్షపతి బొల్లం ఎల్లయ్య బాలాజీ మల్లేశు ఇసంపెల్లి శ్రీనివాస్ వాల్యా తదితరులు రైతులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

తొర్రూరు ఆగస్టు 19 ప్రభాతవార్త

చరిత్రలో నిలిచిపోయే ఫోటోలను సమాజానికి అందిస్తున్న ఫోటోగ్రాఫర్ల ను ప్రభుత్వం ఆదుకోవాలని తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు సూర్నం రామ నర్సయ్య, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్. నాగవాణి, క్లబ్ ఆఫ్ సేవా తరుణి జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు,లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్లను శాలువులతో ఘనంగా సత్కరించారు. మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ జెండాను మండల అధ్యక్షులు మెరుగు కరుణాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక చిత్రంతో చెప్పవచ్చని, చిత్రానిది విశ్వభాష అని పేర్కొన్నారు. పాత గుర్తులను నెమరు వేసుకునే అవకాశం ఫోటోలకే సొంతమని తెలిపారు. ఆర్థికంగా చితికిన ఫోటో, వీడియో గ్రాఫర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఫోటోగ్రఫీ సేవలు మరువలేనివని సమాజంలో జరిగే అన్ని రకాల కార్యక్రమాలను బంధించి చాలామంది జీవితాల్లో మరిచిపోలేని జ్ఞాపకాలను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర చారి, కార్యదర్శి రవికుమార్, కోశాధికారి సాయి, సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చిదిరాల నవీన్, క్లబ్ కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి, కోశాధికారి వజనాపల్లి శ్రీనివాస్, ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు గోపాల్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, సేవా తరుణి కార్యదర్శి లయన్ కూన పద్మా వతి, లయన్ కుమార్ రెడ్డి లయన్ విజయ, లయన్ విమల, లయన్ వరలక్షి ్మ, లయన్స్ ప్రతినిధులు, ఫోటోగ్రఫీ సభ్యులు పాల్గొన్నారు.



## పోలీస్ పహారాలో యూరియా పంపిణీ

నర్సింహులపేట.. ప్రభాత వార్త.. ఆగస్టు 19



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో యూరియా దొరక్క అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు.ప్రాథమిక సహకార సంఘాలు,ఆగ్రోస్ కేంద్రాలు,ప్రైవేటు డీలర్ల వద్ద యూరియా రైతులకు సరిపడా అందుబాటులో లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మంగళవారం నర్సింహులపేట మండల కేంద్రంలో రైతులు ప్రైవేటు డీలర్ల దుకాణాల వద్ద బారులు తీరారు.మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారులు,పోలీసు యంత్రాంగం పహారాలో రైతులకు ప్రతి ఒక్కరికి రెండేసి చొప్పున క్యూలో నిలబెట్టి గొడవలు లేకుండా పంపిణీ చేస్తున్నారు.ప్రైవేట్ డీలర్లు యూరియాను నిల్వ ఉంచారని కొంత మంది రైతులు ఆందోళనకు దిగడంతో స్పందించిన అధికారులు,స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు వినయ్ కుమార్,మండల ప్రత్యేక అధికారి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్,తహసిల్దార్ రమేష్ బాబు,ఎస్ఐ సురేష్ లు డీలర్ల దుకాణాల్లో నిల్వ ఉంచిన యూరియాను తనిఖీ చేసి రైతులకు నచ్చజెప్పి గొడవలకు తావు లేకుండా పంపిణీ చేశారు.నానో యూరియాను రైతులు వాడుకోవాలని సూచనలు చేసి సలహాలు చేశారు.

## విద్యుత్ షాక్ కు గురై గొర్లు మృతి

నెల్లికుదురు, ఆగస్టు 19,ప్రభాతవార్త

మండలంలోని మేచరాజు పల్లి గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై రెండు గొర్లు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గొర్ల యజమాని నక్క యాకయ్య యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ఇంటి నుంచి గొర్లుమేతకు వెళ్తున్న క్రమంలో ఊరి చివరన ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద మేతమేస్తున్న క్రమంలో ట్రాన్స్ఫార్మర్ కు బిగించిన ఎర్త్ తీగకు విద్యుత్ సరఫరా కావడంతో తీగకు తగిలి రెండు గొర్లు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతి చెందిన గొర్ల విలువ రూ.30వేలు ఉంటుందన్నారు. కాగా ట్రాన్స్ఫార్మర్ వద్ద చెట్లు విపరీతంగా పెరిగి ఉన్నాయని వాటి వల్ల ప్రమాదం ఉందని పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని, విద్యుత్తు సిబ్బంది నిరక్ష ్యం కారణంగానేగొర్లు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విచారణ జరిపి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.

## బీజేపీ మొండి వైఖరితో యూరియా కష్టాలు

ఇనుగుర్తి,ఆగష్టు 19,ప్రభాతవార్త



గత ఏడాది దేశంలోనే అత్యధికంగా వరి పండించి రికార్డు సృష్టించిన తెలంగాణ రాష్ట్రానికి, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత రికార్డును గమనంలోకి తీసుకోకుండా,బీజేపీ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరాలో జాప్యం చేయడం వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడిన ఆయన, ఈ విషయంలో కేంద్రం వెంటనే జోక్యం చేసుకొని, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.యూరియా కొరతతో దిగుబడిపై ప్రభావంతెలంగాణలో దాదాపు 80 లక్షల ఎకరాలకు పైగా వరి, మొక్కజొన్న, పత్తి, పసుపు, మిర్చి వంటి పంటలను సాగు చేస్తారని గిరినిష్ తెలిపారు. ఈ పంటలన్నింటిలో యూరియా వినియోగం అత్యధికంగా ఉంటుందని, ముఖ్యంగా వరి దిగుబడి పెరగడానికి యూరియా అత్యంత కీలకమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరాను అడ్డుకోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సరైన సమయంలో యూరియా అందకపోతే పంట దిగుబడి భారీగా తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సీజన్‌లో రైతులు వ్యవసాయం కోసం పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టారని, యూరియా కొరత వల్ల ఆ పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే అవకాశం లేదని ఆయన అన్నారు. కేంద్రం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించకపోతే, వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్తుందని ఆయన హెచ్చరించారు. రైతుల కష్టాలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వ తీరును ఆయన తప్పుబట్టారు.

**రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్**

కేంద్ర ప్రభుత్వం తక్షణమే తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియాను అధిక మొత్తంలో సరఫరా చేసి, రైతులను ఆదుకోవాలని బైరు శ్రీనివాస్




## భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

కొత్తగూడ ఆగస్టు 19 ప్రభాత వార్త

మండల కేంద్రంలో మంగళవారం రోజు బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులు వివిధ కారణాలతో ఆసుపత్రి పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తీరును తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క సీఎం సహాయ నిధి నుంచి రూ.3, లక్షల 45 వేలు రూపాయల గల చెక్కులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ యొక్క చెక్కులను బాధితులకు అందించడం జరిగిందని అతి తొందరగా బాధితులకు చెక్కులు ఇచ్చి భరోసాగా నిలిచిన మంత్రి సీతక్క గారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు అని ఈ



సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇర్ఫరాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, గాంధీనగర్ గ్రామ పెద్దమనిషి మల్లెల బాబు, నాయకులు బానోత్ ఈర్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

గూడూరు పిఎసిఎస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మంగళవారం సందర్శించారు. ఆరోజు పిఎసిఎస్ కౌంటర్ ద్వారా రైతులకు చేపట్టిన యూరియా పంపిణి ప్రక్రియను పరిశీలించారు. పంపిణి కొరకు నిల్వ చేసి ఉంచిన యూరియా బస్తాలను లెక్క చూసి మొత్తం విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ సందర్శన సమయంలో రైతులు పిఎసిఎస్ ప్రాంగణంలో వర్షంలో కూడా బారులు తీరి ఉన్నారు. ఈనెల 18న పిఎసిఎస్ వద్ద యూరియా కొరకు వేచి ఉండి యూరియా రాకపోవడంతో బస్టాండ్ సెంటర్‌లో రైతులు ఆందోళనకు దిగి రాస్తారోకో చేసిన విషయం తెలిసిందే. కాగా మంగళవారం 1100 బస్తాల యూరియా రావడంతో రైతులు పెద్ద సంఖ్యలో పిఎసిఎస్‌కు చేరుకొని క్యూ కట్టారు. సొసైటీకి మంగళవారం యూరియా వస్తుందని తెలుసుకున్న వివిధ గ్రామాల రైతులు సోమవారం రాత్రే గూడూరుకు చేరుకొని పిఎసిఎస్ కార్యాలయ సమీపంలోని దుకాణాల గద్దెలపై నిద్రించారు. తెల్లవారుజాము నుండే లైన్‌లో నిలుచున్నారు. తోపులాటల నివారణ దృష్ట్యా వచ్చిన రైతులను గ్రూపులుగా విభజించి పోలీసుల పర్యవేక్షణలో యూరియా పంపిణి చేపట్టారు. మిగిలిన రైతులకు టోకన్లు జారీ చేసారు. ఈ ప్ర క్రియ కొనసాగుతుండగానే జిల్లా ఎస్పీ పిఎసిఎస్‌కు చేరుకున్నారు. పంపిణి పరిశీలన అనంతరం పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, డిసిఒ ఎన్‌వి రావు,



తహసిల్దార్ నాగభవాని, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎఓ మాలిక్‌లతో సమావేశమై మండలానికి యూరియా కేటాయింపు, పంపిణిల గురించి సమీక్షించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే రైతులకు యూరియా పంపిణి చేయాలని కోరారు. రైతుల ఇబ్బందుల దృష్ట్యా ప్రైవేటు డీలర్ల ద్వారా కూడా యూరియా పంపిణికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులందరి వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా వస్తుందని, ఆందోళన చెందకుండా రైతులు కొంచెం సంయమనం పాటించాలని ఎస్పీ కోరారు. ఇదిలా ఉండగా యూరియా పంపిణికి సంబంధించి గూడూరు మండలంలో నెలకొని ఉన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలోనే జిల్లా ఎస్పీ మంగళవారం పిఎసిఎస్‌ను సందర్శించినట్లు తెలిసింది. ఈ మధ్యకాలంలో యూరియా కొరకు పెద్ద సంఖ్యలో రైతులు పిఎసిఎస్‌కు చేరుకొని అవస్థలు పడడం, ఆందోళనలు చేపట్టడం వంటి అంశాల దృష్ట్యా మండలంపై ఎస్పీ దృష్టి సారించినట్లు తెలిసింది. ఎస్పీ వెంట డిఎస్‌పి తిరుపతిరావు, గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు ఉన్నారు.

## యూరియాను బ్లాక్ చేస్తే కఠిన చర్యలు తప్పవు



కొత్తగూడ ఆగస్టు 19 ప్రభాత వార్త

రైతుల కు యూరియాను బ్లాక్ చేస్తే కఠిన చర్యలు తప్పవని మండల స్పెషల్ ఆఫీసర్ మరియు తహశీల్దార్ సురేష్ , రాజు లు అన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్ ధ్వర్యంలో రైతు వేదికలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా బ్లాక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, జిల్లా కలెక్టర్ తో పాటు టాస్క్ ఫోర్స్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. ఎలాంటి అవకతవకలు జరిగిన వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో డీలర్లు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో అతిధి పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడ ఆగస్టు 19 ప్రభాత వార్త

మండలంలోని పోలారం కేజీబీవి పాఠశాలలో ఒక హిందీ అతిధి తాత్కాలిక పోస్టుకు మహిళ ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ గుమ్మడి లక్ష్మి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు అకాడమిక్ క్వాలిఫికేషన్స్ బి ఎ, బీ ఈ డి హిందీ, ప్రచార క్, డిగ్రీ మరియు శిక్షణ కళ ప్రావీణ్యం కలిగి ఉండాలన్నారు. కేజీబీవీ నిబంధనల మేరకు ఈ విద్యా సంవత్సరానికి అతిధి తాత్కాలిక సి ఆర్ టీ పని చేయాల్సి ఉంటుందన్నారు. చివరి తేది 2008 2025 నుండి 21.08.2021 లోపు ఉదయం 9. గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కేజీబీవీ పోలారం పాఠశాలలో ఆసక్తి కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవలన్నారు. మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## పల్లె దవాఖానాను సందర్శించిన డిఎంహెచ్ఓ

గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలంలోని భూపతిపేట పల్లె దవాఖానా (హెల్త్అండ్‌వెల్‌నెస్ సెంటర్)ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖానా ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ప్రజారోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లతో సమావేశమై వారి పని తీరును సమీక్షించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల నివారణ దిశగా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు మరింత విస్తృతంగా అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సీజన్‌లో అత్యవసరమైతే తప్ప సెలవులు మంజూరు చేయడం జరగదని స్పష్టం చేసారు. సిబ్బంది అందరు అందుబాటులో ఉండి నిరంతర వైద్య సేవలను

## విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేత



గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణి చేసారు. ఈమేరకు మంగళవారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్ ఈ పుస్తకాలను విద్యార్థులకు అందజేసారు. ఆంగ్లం, జనరల్ నాలెడ్జ్ అంశాలకు సంబంధించి రూపొందించిన పోటీ పరీక్ష పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందజేసిన ఫౌండేషన్‌వారిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన నాల్గవ తరగతి విద్యార్థిని కీర్తన లీటిల్ టీచర్‌గా వ్యవహరించిన విధానాన్ని ఎమ్మీఓ అభినందించారు. కార్య క్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, పాఠశాల హెచ్ఎం పులి దేవేందర్, సీఆర్‌పి బావుసింగ్, అంగన్వాడీ టీచర్ శ్రీలత పాల్గొన్నారు.

## యూరియా అందించడంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం

కొత్తగూడ ఆగస్టు 19 ప్రభాత వార్త

రైతుల కు యూరియా అందించడంలో ఎందుకు ఇంత నిర్లక్ష ్యం అని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఆగబోయిన రవి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన డీలర్ల సమావేశంలో ఆయన మాట ్లాడుతూ రైతులకు యూరియా అందించడం లో ఎందుకు నిర్లక్ష ్యం చేస్తున్నారు.యూరియా అసలు అందుబాటులో ఉందా.. వస్తుందా..లేకుంటే ఏమి చేస్తారు చెప్పండని అధికారులను అడుగగా రెండు మూడు రోజుల్లో వస్తాయని ఊహ జనిత సమాధానం చెప్పి దాటవేత దోరనితో మాటలు చెప్పడం జరిగిందన్నారు. ఈ రెండు రోజు ల్లోగా యూరియా రాకుంటే రైతుల పక్షాన ఈ ఉమ్మడి మండల రైతులతో కలిసి కొత్తగూడ మండల కేంద్రంను దిగ్బంద్ చేస్తామని రైతులకు న్యాయం చేయని అధికారులు, ప్రభుత్వం ఉంటే ఏమి లేకుంటే ఏమి పంట సమయం లో ఎరువులు వేయకుంటే పంటలు ఎలా పండుతాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## పాపం..యూరియా కోసం ఇలా

గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

తెల్లవారితే యూరియా ఇస్తారన్న ఆశతో రైతులు రాత్రి పూటనే మండల కేంద్రానికి చేరుకొని కనిపించినచోటల్లా కునుకు తీస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 1200 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి జరిగినట్లు అధికారులు చెపుతున్నప్పటికీ యూరియా కొరకు రైతులు ఇంకా వెంపర్లాడుతూనే ఉన్నారు. స్థానిక పిఎసిఎస్ కే ంద్రంగా నెల రోజులుగా ఈ యూరియా పంపిణి కొనసాగుతుండగా ప్రతి నిత్యం రైతులు యూరియా కొరకు పిఎసిఎస్ చుట్టు తిరగడం కనిపిస్తున్నది. మండలానికి యూరియా కేటాయింపులో జరుగుతున్న కొద్దిపాటి ఆలస్యం కారణంగా రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. యూరియా వచ్చినప్పుడల్లా పిఎసిఎస్ వద్ద జాతర వాతావరణం నెలకొంటున్నది. యూరియా అందుబాటులో ఉన్న రోజు కొనుక్కొని వెళుతున్న రైతులు యూరియా రాని రోజు ఆందోళనకు దిగుతున్నారు. రైతుల వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా తెప్పించడం కొరకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నామని వ్యవసాయాధికారులు చెపుతున్నప్పటికీ రైతుల నుండి ఒత్తిడి తప్పడం లేదు. ఇచ్చినప్పుడల్లా ఒక్కొక్క బస్తా మాత్రమే దొరుకుతున్న క్రమంలో తమకు యూరియా సరిపోవడం లేదని రైతులు గొడవకు దిగడం సాధారణంగా మారిపోయింది. పిఎసిఎస్‌కు మంగళవారం యూరియా లోడ్ వస్తుందని తెలుసుకున్న రైతులు వివిధ గ్రామాల నుండి సోమవారం రాత్రే గూడూరుకు చేరుకొని పిఎసిఎస్ కార్యాలయం ముందు ఉన్న షాపుల గద్దెలపై చలికి వణుకుతూ కునుకుతీసారు. తప్పనిసరి పరిస్థితిలో వర్షంలో కూడా రైతులు యూరియా కొరకు లైన్‌లో నిలుచొని కొనుక్కొని వెళుతున్నారు. ఇక్కడి పరిస్థితి తెలుసుకున్న జిల్లా ఎస్పీతో సహ పలువురు అధికారులు మంగళవారం పిఎసిఎస్‌ను సందర్శించి పంపిణి ప్రక్రియపై సమీక్షించారు.

## గూడూరులో ప్రపంచ ఫోటోగ్రఫీడే

గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఉషా స్టూడియో వద్ద ఏర్పాటు చేసిన కార్య క్రమంలో సంఘం మండలశాఖ అధ్యక్షుడు చెన్నబోయిన లక్ష్మణ్ అసోసియేషన్ జెండా ఎగురవేసారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫోటో, వీడియోగ్రఫీ కళ నేడు అనేక కొత్త హంగులతో ముందుకు వెళుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి అజ్మీర వెంకట్, కోషాధికారి ఎం ప్రభాకర్, సీనియర్ ఫోటోగ్రాఫర్ అయినవోలు బాలచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వాయి సాయి, శ్రీరాంలతో పాటు మండలానికి చెందిన వీడియో, ఫోటోగ్రాఫర్లు లాల్‌సింగ్, శ్రీధర్, శరత్, యశ్వంత్, ప్రభాకర్, చంద్రశేఖర్, వెంకటేష్, సురేష్, కిరణ్, విజయ్, మహేష్, రాజేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ధర్మసాగర్ ఆగస్టు 19 (ప్రభాతవార్త):**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్యసేవల నిమిత్తం ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది వస్తుంటారని అడిగి తెలుసుకుని ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జ్వరాల కేసుల నమోదు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, ఏయే వ్యాధులకు సంబంధించిన రిపోర్టులను ఏ విధంగా తెప్పించుకుంటున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి కావాల్సిన మందుల ఇండెంట్ ను సంబంధిత పోర్టల్ లో ఏ విధంగా నమోదు చేస్తున్నారని కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వను పరిశీలించారు. అదేవిధంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించారని, హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారని వైద్యాధికారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 820 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశామని, ఇందులో 84 మందికి ఎక్స్రే పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ అరుణ దేవి కలెక్టర్ కు తెలియజేశారు. కలెక్టర్ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. ప్రణాళిక మేరకు ఎక్కువ సంఖ్యలో స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు. గ్రామాలలో జ్వర సర్వే ను నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన ఇప్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో,ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




## మోడల్ హౌజ్ నిర్మించివ్వాలి

### మలేషియా టెక్నాలజీయే శరణ్యం
### లేదంటే అసంపూర్తి నిర్మాణాలే
### పునాదికి అప్పు కరువు
### నాటి ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల్లేవ్

**పరకాల ప్రభాత వార్త**

గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా లబ్దిదారులు అసంపూర్తి నిర్మాణాలకే పరిమితమయ్యారు. కొందరు నిరుపేదలు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్న వారికి హౌజింగ్ బోర్డు అధికారులు సర్వే,ఫోటోలు తీసుకుని పోగా ఇల్లులు వస్తాయని పూర్తి నిర్మాణం చేసుకున్నారు. ఆ కాలంలో ప్రభుత్వం మారడంతో అసలు హౌజింగ్ బోర్డు అడ్రస్సే గల్లంతు అయింది. ఇది అప్పట్లో పరకాల నియోజకవర్గంలో నెలకొన్న కన్నీటి పథకం అని హౌజింగ్ లో పని చేసిన వారే కితాబు ఇవ్వడం గమనార్హం.వేగవంతం ఎలా? ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని, అదే రోజు గృహప్రవేశాలు చేయాలని వేగవంతం చేయాలన్న విషయం గమనార్హం. అసలు పునాది నిర్మాణం చేయాలంటేనే రూ.లక్షకు పైగా అవుతోంది.దానికోసం చెప్పులు అరిగేలా తిరిగితే చేతిలో చిప్పే మిగలుతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానితో పైగా ప్రభుత్వ సూచనల మేరకు మోడల్ హౌజ్‌గా నిర్మించుకుంటే అదనపు భారం ఉండదని ఉరకలెత్తిన్నారు. ఇది భావ్యమా? అని నిరుపేద లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోడల్ హౌజ్ లు కావాలి! మలేషియా టెక్నాలజీతో రూ.5 లక్షలతో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మించుకోవచ్చని నాలుగు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా నాలుగు జిల్లాలో మోడల్ హౌజ్ ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. అదే తరహాలో ఎంతో కష్టంతో కూలీ చేసి కూడబెట్టుకున్న డబ్బుతో సంపాదించుకున్న స్థలం ఉన్నవారికి మోడల్ హౌజ్ నిర్మించి ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు. కేవలం 45 రోజుల్లో నిర్మితమయ్యే ఇందిరమ్మ ఇల్లు త్వరితగతిన నిరుపేదలకు నీడ కల్పించే అవకాశం కూడా ఏర్పడుతుందని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చెబుతున్నారు. తద్వారా ప్రభుత్వ లక్ష ్యం కూడా సంపూర్ణంగా నిర్వహించబడుతుందని లబ్ధిదారులు వేడుకుంటున్నారు. అందుకుగానూ మలేషియా టెక్నాలజీ మోడల్ హౌజ్ యే శరణ్యమని అంటున్నారు. పాలకులారా ఆలోచించండి.



## టీడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ ఏర్పాటు

**జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్‌గా పెండ్యాల రంజిత్ కుమార్**



**భూపాలపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడ్ హక్ కమిటీని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన ఫెడరేషన్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులి పలుపుల ఆనందం, వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడుతాడి బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్టు ఎండీ సాదిక్ తదితరుల సమక్షంలో అడ్ హక్ కమిటీ ఎన్నిక కాగా ఈ కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మంగళవారం ప్రకటించారు. జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభల నిర్వహణ అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా పెండ్యాల రంజిత్(వీ6), కో కన్వీనర్లు బొల్లా రాజేందర్ (ప్రజాజ్యోతి), మార్క మురళీకృష్ణ (మెట్రో ఈవినింగ్) ,దేంచనాల తిరుపతి,సభ్యులుగా సల్పాల తిరుపతి, మేశినేని పూర్ణచందర్ రావు, బత్తుల మహేష్,బండారి రాజు తదితరులు ఎన్నికయ్యారు. జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభలు జరిగే వరకు ఈ అడ్ హక్ కమిటీ కొనసాగుతుందని అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్,జాతీయ కౌన్సిల్ సభ్యులు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుతాడి బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్టు ఎండీ సాదిక్ ల ఆధ్వర్యంలో అడ్ హక్ కమిటీ పని చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల పక్షాన సమస్యలపై పోరాడే లక్ష ్యంతో ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం, కార్మిక శాఖ గుర్తింపు పొందిన తొలి ట్రేడ్ యూనియన్ అని, ఈ సంఘం ఏ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధ సంఘం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఫెడరేషన్ అనేది జర్నలిస్టుల పక్షాన పోరాడే ఇండిపెండెంట్ సంఘం అని,కొంతమంది కావాలని ఈ సంఘం తమ పత్రిక సంఘం అని.. పార్టీ సంఘం అని తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నట్టు తెలుస్తుందని ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఎప్పటికీ ఇండిపెండెంట్ గానే కొనసాగుతుందని,ప్రభుత్వాలకు, పార్టీలకు అనుబం ధంగా ఉండదని ఆయన నొక్కి చెప్పారు. జిల్లాల్లో ఫెడరేషన్ పాత సభ్యులతో పాటు కొత్తగా చేరేందుకు ముందుకువచ్చేప్రింట్, ఎలక్ట్రా నిక్ మీడియా జర్నలిస్టులను సంఘంలో చేర్చుకుని సభ్యత్వం ఇవ్వాలని కోరారు.

## అధిక ధరలకు విక్రయిస్తే కఠినచర్యలు : కలెక్టర్

**నర్మెట, ప్రభాతవార్త :** యూరియా అధిక ధరలకు విక్రయించినా, కొరత సృష్టించినా షాపు యజమానులపై కఠినచర్యలు తప్పవని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష అన్నారు. నర్మెట మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను మంగళవారం తనిఖీ నిర్వహించిన ఆయన రికార్డులను పరిశీలించడంతోపాటు యూరియా కొనుగోలు చేసిన రైతులతో ఫోన్లు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిసరాలను పరిశీలించి సిబ్బంది హాజరు పట్టికను కాలానికి అనుగుణంగా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, మెరుగైన సేవలు అందించాలని రక్తపరీక్షలను పెంచాలని, వైద్యాధికారి ఉదయ్‌కిరణ్ కు సూచించారు. గర్భస్రావాలు అధికంగా రికార్డు కావడంతో జిల్లా వైద్యాధికారి మల్లికార్జున రావుతో ఫోన్లో మాట్లాడారు. ఆయన వెంట డిఏఓ అంబికా సోనీ, తహసిల్దార్ మోహిన్ ముస్తాబ, ఏవో కరుణాకర్, ఆర్ఐ సింగారపు సాయిబాబా, తదితరులు ఉన్నారు.

# శ్రీనివాస గోవిందా..


# గోవిందా...!?

- ఆలయ 'కీలక' ఉద్యోగి బదిలీ..
- ఫలించిన 'ప్రభాతవార్త' వరుస కథనాలు..
- కాళేశ్వరంలో హర్షం వ్యక్తం చేస్తున్న వైనం..!

**కాళేశ్వరం, ఆగష్టు 19, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో 'కీలక' ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్ దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు బదిలీ వేటు వేశారు. డిప్యూటేషన్‌పై మంచిర్యాల జిల్లా గూడెం సత్యనారాయణ స్వామి ఆలయానికి బదిలీ అయ్యారు. కాగా అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె.చంద్రశేఖర్‌ను కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన శ్రీనివాస్ అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడంతో పాటు 'ప్రభాతవార్త' అనేక కోణాల్లో దర్యాప్తు చేపట్టి వరుస కథనాలను ప్రచురించింది. దీంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమీషన్, సహాయ కమీషనర్‌లు ఇటీవలె కాళేశ్వరంకు చేరుకొని విచారణ చేపట్టారు. ఈనేపథ్యంలో మంగళవారం ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ డిప్యూటేషన్‌పై మంచిర్యాల జిల్లా గూడెంకు బదిలీ అయినట్లు ఆలయ అధికారులు ఉత్తర్వులు వెలువరిచారు. కాగా కాళేశ్వరంలో కొంతమంది బదిలీ అనే 'వార్త' వినగానే ఆనందంతో సంబరాలు నిర్వహించుకున్నట్లు తెలిసింది. మరికొంతమంది అయితే ఏకంగా సోషల్ మీడియా వేదికగా కొన్ని వ్యాఖ్యలను జోడించి హర్షం వ్యక్తం చేసినట్లు తెలిసింది. 'ప్రభాతవార్త' వరుస కథనాలు వెలువరించడంతో డిప్యూటేషన్‌పై బదిలీ వేటు పడడంతో 'ప్రభాతవార్త' వరుస కథనాలు ఫలించనట్లయింది. ఏది ఏమైనా కానీ ఓ అధికారిపై ఇంత వ్యతిరేఖత ఉండడం బహుశా ఇదే మొదటి సారి కావచ్చుననే చాలా మంది ఈ విషయం పట్ల చర్చించుకోవడం కొసమెరుపు.



బదిలీ అయిన బుర్రి శ్రీనివాస్



## చిన్నగూడూరు వాసి కి డాక్టరేట్

**చిన్నగూడూరు,ఆగస్టు19,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గాడిపల్లి సునీల్ వ్యాయామ విద్యా విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. హైదరాబాద్ లోని టాగూర్ ఆడిటోరియంలో మంగళవారం ఉదయం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణ్ సమక్షంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రొఫెసర్. వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, చిన్న గూడూరు గ్రామస్తులు, స్నేహితులు డాక్టర్. సునీల్ కుమార్ నీ అభినందించారు. గతంలో కాకతీయ యూనివర్శిటీలో జరిగిన 21వ స్నాతకోత్సవంలో బంగారు పతకం అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 20వ స్నాతకోత్సవంలో వ్యాయామ విద్యా (స్పోర్ట్స్) విభాగంలో బంగారు పతకాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అందుకున్నారు.



# అట్టహాసంగా తెలంగాణా సైన్సు కాంగ్రెస్-2025 ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

అంగరంగ వైభవంగా.. అట్టహాసంగా తెలంగాణా సైన్సు కాంగ్రెస్ -2025 ప్రారంభమైంది. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్ లో ఈనెల 19నుంచి 21తేదీల మధ్య, కాకతీయ విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు గుర్తుగా కాకతీయ విశ్వవిద్యాలయం, తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ సంయుక్త నిర్వహణ లో ప్రారంభిస్తునట్టు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, తెలంగాణా సైన్సు కాంగ్రెస్-2025 చైర్మన్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి వెల్లడించారు. సంక్షేమ, సేవ సైన్సు లక్ష్యం కావాలని, యువత ఆ దీశాగా అడుగువేయాలి అని తెలిపారు. క్వాంటం ఫిజిక్స్, ఎన్విరాన్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ నూతన శాస్త్ర, సాంకేతికరంగాలలో అడుగిడుతున్నామని, వికసిత్ భారత్ 2047 దిశగా, తెలంగాణా రైజింగ్ దిశగా కదులుతున్నామన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీ కలయిక అవసరం అన్నారు. గౌరవ అతిధులుగా హాజరైన తెలంగాణా కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆచార్య బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ యువత నైపుణ్యం ద్వారా సాధికరంతా సాదిస్తారని, మల్టీ డిసిప్లైన్ అప్రోచ్ అనేది నేటి ప్రత్యేకత అన్నారు. భారతీయ యువతవిద్య, వైజ్ఞానిక పరంగా ప్రపంచానికి పోటి ఇస్తుందన్నారు. 17వ, 18వ, 19వ శతాబ్ధాలలో వచ్చిన మార్పులు 20వ శాతబ్దంలో డిజిటల్ విప్లవంలో ఉన్నామన్నారు. దేశ యువ జనభా 60శాతం మన గర్వకారణం అన్నారు. తెలంగాణ అకాడమీ అఫ్ సైన్సు అధ్యక్షులు ఆచార్య మోహనరావు మాట్లాడుతూ సామజిక పరివర్తనకు సైన్సు ఒకసాధనం అన్నారు. భారతదేశం సైన్సుకు కట్టుబడి ఉందన్నారు. మన రక్షణ వ్యవస్థ చాల బలియుమైనదని ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి తెలిసిందన్నారు. కోవిడ్‌తో మన శాస్త్ర పరిజ్ఞానంను ప్రపంచం ముందు ఉంచి ప్రపంచానికి తలమానికం అయ్యిందని, తెలంగాణ అకాడమి అఫ్‌సైన్సు ఆవిర్భావం,



ఆంధ్రప్రదేశ్ అకాడమీ అఫ్ సైన్సు నుంచి వచ్చిందని గొప్ప గొప్ప వ్యక్తులు దీనికి సారధ్యం వహించారన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం 50సంవత్సరాలలో అడిగిడుతుందని చాల గొప్ప గొప్ప వ్యక్తులను ఈ యూనివర్సిటీ అందించిందన్నారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు పి.వి.నరసింహారావు పూర్వ విద్యార్థి అని గుర్తు చేశారు. తాను కుడా ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అని గుర్తు చేశారు. ముఖ్య అతిథి డి.ఆర్.డి.ఓ పూర్వపు చైర్మన్, భారత ప్రభుత్వ మినిస్ట్రీ అఫ్ డిఫెన్సు సైంటిఫిక్ అడ్వైసర్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేటివ్ స్కిల్స్ ఫర్ ఎంపవర్మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ట్రాన్స్ఫర్మింగ్ యంగ్ ఇండియా" థీమ్ తో సైన్స్ కాంగ్రెస్ నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఎక్కువ మంది విద్యార్థులు, యువత ఆవిష్కరణలు భారత్ దేశానికి ఆదర్శం అని, 4.34 కోట్ల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈ సంఖ్య కొన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ అన్నారు. భారతీయ యువత ఎక్కువ మంది ప్రపంచం వ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారన్నారు. వేల ఇంజనీరింగ్ విద్యాసంస్థలు రాష్ట్రంలో ఉన్నాయని, 1.5 మిలియన్ మంది దేశం నుండి ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారని, 90శాతం మంది ఉద్యోగాలు పొందుతున్నారు, 2016లో కేవలం 458 స్టార్ట్ అప్స్ ఉన్నాయని, ప్రస్తుతం 1.75 మిలియన్ స్టార్ట్ అప్స్ వచ్చాయని తెలిపారు. ఆవిష్కరణలు ప్రస్తుత స్థితిని మారూస్తున్నాయని, ఇది విప్లవాత్మక మార్పు అన్నారు. గ్రామీణ నేపథ్యం, కుటుంబ నేపథ్యం అనేది ముఖ్యం కాదని, ఆలోచన సరళి ముఖ్యం అన్నారు. యువత మైండ్ సెట్ ప్రస్తుతం మారాల్సిన అవసరం ఉంది. నాఆవిష్కరణ ఈ దేశానికి ఉపయోగపడేలా వుండాలి అనే మైండ్ సెట్ రావాలి అన్నారు. ప్రపంచ సాంకేతికతో పోటీ పడే మనస్తత్వం, ఆవిష్కరణలో కొత్తదనం, ఏ.ఐ.ఎం.ఎల్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటం టెక్నాలజీ లాంటి ఏరియాలు అధ్యయనం, పరిశోధనకు యువతలో రావాలి అన్నారు, ప్రపంచానికి భారత్ అవసరం ఉంది అన్నారు, తెలంగాణా రాష్ట్రంలో కాకతియుల పెరుతో ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయం గొప్ప గొప్ప వ్యక్తులను అందించిందని, యూనివర్సిటీకి రావటం చాల ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్టు, సహకరించిన సంస్థల కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణా సైన్సు కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి మాట్లడారు. తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ జనరల్ సెక్రటరీ ఆచార్య ఎస్. సత్యనారాయణ, ట్రెజరర్ ఆచార్య ఎస్.ఎం. రెడ్డి వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్తాఫ్ హుస్సేన్‌తో పాటు తెలంగాణా అకాడమి అఫ్ సైన్సు ఫెలోలు, పాలకమండలి సభ్యులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. అతిధులు చే తెలంగాణా సైన్సు కాంగ్రెస్ అబ్స్ట్రాక్ట్ ను విడుదల చేశారు. అదే విధంగా తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సు సహకారం తో అల్ ఇండియా రేడియో విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ భారతదేశంలో తొలి వనితా వైద్యులు" పుస్తకాన్ని, కాకతీయ విశ్వవిద్యాలయ జియాలజి విభాగ పూర్వపు విద్యార్థి ఎ.జి.ఎస్. రెడ్డి రచించిన "ది రీసెర్చర్స్ కంపాస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.



## దోర్నకల్‌లో కలెక్టర్ విస్తృత పర్యటన

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

జిల్లాలోని దోర్నకల్ మండలంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఫర్టిలైజర్ షాప్‌లు, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నూతన టెక్నాలజి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసుల ద్వారా తరగతులు నిర్వహించాలని, పిల్లలకు అర్ధమయ్యే రీతిలో విద్యాబోధనలు అందించాలన్నారు. మెనూ ప్రకారం పిల్లలకు రుచికరమైన బోజనం అందించాలన్నారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, నిత్యం శానిటేషన్ నిర్వహించాలన్నారు. జిల్లాలో యూరియా కొరత సృష్టించవద్దన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా విక్రయాలు జరుపాలన్నారు. ఆధార్‌కార్డు ద్వారా మాత్రమే అమ్మకాలు జరుపాలన్నారు. ప్రతిరోజు స్టాక్ వివరాలను రైతులకు సూచిక బోర్డు ద్వారా తెలియజేయాలన్నారు. అలాగే నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.వర్షాకాల సీజన్‌లో విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్న చోట వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. నిత్యం ప్రజలకు వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రొత్సహించాలన్నారు.జిల్లాలోని ప్రత్యేక అధికారులందరూ వారికి కేటాయించిన మండలాల్లో వరదల కారణంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉండాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, దోర్నకల్ తహాశీల్దారు ఇమ్మానియేల్, ఎంపిడివో తదితరులు ఉన్నారు.

## ఘనంగా లూయిస్ డాగురే జయంతి వేడుకలు

**నర్మెట, ఆగస్టు 19 ప్రభాతవార్త :**



నర్మెట మండలకేంద్రంలోని చౌరస్తాలో మంగళవారం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండలఅధ్యక్షులు గుండేటి రాంచందర్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఫోటోగ్రాఫర్లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ జిల్లా కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, మండల కమిటీ గౌరవ అధ్యక్షులు వలబోజురమేష్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గోల్కొండ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు నిమ్మ కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి కంతి మహేష్, ఆర్గనైజర్ బోడిక వినోద్ కుమార్, కార్యవర్గ సభ్యులు అనిల్, కార్తీక్, శ్రీకాంత్, అరుణ్, ఫోటోగ్రాఫర్లు జనార్దన్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం అమలుచేయాలి

**బచ్చన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

టియుటిఎస్ బచ్చన్నపేట మండలశాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ కొన్నె పాఠశాలలో సెప్టెంబర్ 1పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే మహాధర్నా పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు గుదిబండగా మారిన నూతన పెన్షన్(సిపిఎస్) విధానాన్ని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్)లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని(ఒపిఎస్) అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న అన్నిరకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తెలియచేశారు. మహాధర్నాకు పెద్దమొత్తంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు రామవజ్జుల అనిల్, ప్రధాన కార్యదర్శి ఈరగానీ సంతోష్‌కుమార్, మండల కార్యదర్శినరేంద్ర, జిల్లా కార్యదర్శి తుంగ సారయ్య, పిఆర్‌టియు సీనియర్ సభ్యులు కృష్ణంరాజు, జల్లి నాగరాజు, బి.శ్రీనివాస్, శ్రీనివాసులు, మాజీద్, లక్ష్మీ,పావని, అపరంజి, సురేష్, గణేష్, దిలీప్, బాపురాజు, పి కరుణాకర్, బి.మహేష్‌కుమార్, సోమన్న, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం బాలకిషన్ పాల్గొన్నారు.



## గణేష్ విగ్రహాలు తరలించే సమయంలో విద్యుత్ తీగల నుంచి జాగ్రత్త

**- ఎస్ఐ బి.శ్రవణ్‌కుమార్**

**లింగాలఘణపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త :**



ఎత్తైన గణేష్ విగ్రహం పెడుతున్నామనే ఉత్సాహం విషాదం కావొద్దని, అశ్రద్ధగా ఉండొద్ద అని, ఎత్తైన గణేష్ విగ్రహాలను వాహనాలలో తరలించే సమయంలో కరెంటు తీగలు గమనిస్తూ వెళ్ళాలని తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ బి.శ్రవణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎత్తయిన గణేష్ విగ్రహాలను తరలించే సమయంలో కరెంటు తీగలు తగిలి ప్రమాదాలు సంభవించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఎవరూ ప్రమాదాల బారిన పడవద్దు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవం సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఎత్తైన విగ్రహాలు తరలించే విషయాన్ని స్థానిక పోలీసులకు, ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియజేయాలని తద్వారా ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత సమన్వయంగా ఉండాలని, అతి విషయాలకు వెళ్లొద్దుఅని, గొడవలు పెట్టుకోవద్దు అని కోరారు.

## శాంతియుతంగా చవితి ఉత్సవాలు జరుపుకోవాలి

**బచ్చన్నపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేశ్ నవరాత్రులు జరుపుకోవాలని ఎస్ఐ హమీద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రత, బందోబస్తు కోసమే గణేశ్ ఆన్‌లైన్ నమోదు విధానం ప్రవేశపెట్టామన్నారు. రాష్ట్ర పోలీస్ వెబ్‌సైట్‌లో గణేశ్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు సంబంధించిన అనుమతి కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండపాల ఏర్పాటు, నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసుశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవడం వల్ల మండపాలు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారనే పూర్తి సమాచారం పోలీసుల వద్ద ఉంటుందన్నారు. ఉత్సవాలు ముగిసే వరకు పోలీసు భద్రత కల్పించడం సులభంగా ఉంటుందన్నారు.

# జిల్లాలో ఎరువుల కొరత రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలి

**-రైతులకు ఎరువులు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

మహాముత్తారం, ఆగష్టు 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎరువుల కొరత రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం మహాముత్తారం మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ ఎరువుల లభ్యత, స్టాకు వివరాలను వ్యవసాయ శాఖ ఏఓ అనూషను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా వక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. యూరియా అవసరం బాగా పెరిగిపోయిందని రైతులు పంట సాగును దృష్టిలో ఉంచుకుని యూరియా ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా యూరియా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మండలాలలోని సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం తనిఖీ చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు కొరత రాకుండా సర్దుబాటు చేయాలని సూచించారు. యూరియా స్టాక్ లేదు అనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వాస్తవ పరిస్థితులను తెలియచేయాలని సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసు శాఖ క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. సహకార పరపతి సంగం ఎరువుల దుకాణం ద్వారా రైతులకు ఎరువులు సరఫరా జరుగుతున్నదని, ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా అందుబాటులో ఉన్నట్లు ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఓ అనూష, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త

కాటారం మండలం విలాసాగర్ మానేరు వాగు నుండి నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అధిక లాభాలను ఆర్జించే ఉద్దేశ్యంతో భూపాలపల్లికి ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా బస్వాపూర్ సమీపంలోని టోల్‌గేట్ వద్ద గంగారంకు చెందిన రెండు ట్రాక్టర్లు, భూపాలపల్లికి చెందిన నాలుగు ట్రాక్టర్లను మాటు వేసి పట్టుకోవడం జరిగిందని కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు ఆరు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త



కాటారం మండలంలోని కొత్తపల్లి రామంలో కుంభం రాంరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో అలాగే కాటారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పసుల కోటేష్ కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించి ఓదార్చారు. మృతుల ఆత్మశాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో వారివెంట బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, పంతకాని సడవలి, పూర వెంకటేశ్వర రావు, జక్కు శ్రవణ్, గంట శ్రవణ్, ఆత్కూరి బాలరాజు, కొండపర్తి రమేష్, చకినాల ప్రశాంత్, చందా శ్రీనివాస్, గద్దం చిన్న చంద్రయ్య, గంట సమ్మయ్య, మంతుర్తి రాజకుమార్, పెద్ది లక్ష్మయ్య, అజ్మీరా దేవనాయక్, కోట రమేష్, పాగె సమ్మయ్య, పాగె రజాకర్, కూర స్వామి, కూర దేవేందర్, ఆడెపు రమేష్, కాసార్ల మల్లేష్, అజ్మీరా శోభన్, రత్న రమేష్ రెడ్డిలతో పాటు తదితరులు ఉన్నారు.

## బిజెపిలో పలువురి చేరిక

**-పార్టీలోకి ఆహ్వానించిన చల్ల నారాయణ రెడ్డి**

కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త



కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి బిజెపి పార్టీలోకి పలువురు చేరారు. పార్టీలో చేరిన వారికి బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో కాటారం మండల ఇంచార్జ్ పిల్‌మరి సంపత్, మాజీ సర్పంచ్ రాజ్, డాక్టర్ రఫీ, కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్, సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి, బండం మల్లారెడ్డి, శ్రీశైలం, బొంతల రవీందర్, చీర్ల బాపురెడ్డి, లక్కు నాయక్, గోగు రాజేష్, కిషోర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసిన పీఓ

కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏటూరు నాగారం ఐటీడీఏ ప్రోగ్రాం ఆఫీసర్ చిత్రా మిశ్రా మంగళవారం సందర్శించారు. ఫార్మసీ, ల్యాబ్‌ను పర్యవేక్షి ంచారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని, ల్యాబ్ సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి అంతా తిరిగి పేషంట్లకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా వైద్యులు, వైద్య సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ మౌనిక, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రమోద్, ఫార్మసిస్ట్ రష్యా, ల్యాబ్ టెక్నీషియన్ పుష్ప, స్టాఫ్ నర్స్ కృపావరం సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి

**-ఫిక్స్‌డ్ వేతనం వచ్చే విధంగా జీఓ జారీ చేయాలి**

కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త



అనేక సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో ఆశాలము పని చేస్తున్నామని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు సరిపోక అనేక రకాల అవస్థలు పడుతున్నామని కాటారం మండలంలోని ఆశాలు పేర్కొన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిరసన చేపట్టి వినతిని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పిల్లల్ని కుటుంబాన్ని పోషించడం కష్టంగా ఉందని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతభత్యాలు పెంచాల్సిన అవసరం ఉన్నదన్నారు. పెండింగ్‌లో ఉన్న జూలై నెల జీతం వెంటనే చెల్లించాలన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఫిక్స్ వేతనం వచ్చే విధంగా జీవోలు జారీ చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఆషాలు మరణిస్తే ఖర్చులు చెల్లించాలన్నారు. అదనపు పని భారాన్ని తగ్గించాలన్నారు. పారితోషికం లేనటువంటి పనులు ఆశాలతో చేయించరాదన్నారు. రాజేశ్వరి, జయప్రద, పద్మ, రమాదేవి, రుక్సానా, లత, సంధ్య, సరిత, లక్ష్మీ, కవిత, నాగమణి, పార్వతి, సమ్మక్క తదితరులు ఉన్నారు.

## ఒక ఫొటో ఎన్నో మాట్లాడలేని అనుభూతులకు సాక్ష్యం

ముత్తారం, ప్రభాతవార్త.

ఒక ఫొటో ఎన్నో మాట్లాడలేని అనుభూతికి సాక్ష ్యం అని ముత్తారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముత్తారం మండల వ్యవస్థాపక అధ్యక్షుడు అనుమ వీరస్వామి అన్నారు. ముత్తారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముత్తారం చౌరస్తాలో ఘనంగా 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఫొటో 100 ప్రశ్నలకు సమాధానమని అన్నారు. ఎన్నో మధుర జ్ఞాపకాలను బంధించే చిత్రమే ఫొటో అని అన్నారు.

## 16 సర్కిళ్ల ఎస్ఈ, డీఈలతో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ సమీక్ష

**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు**

**- వివరాలు వెల్లడించిన కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

కొత్తగూడెం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) కార్పోరేట్ కార్యాలయం విద్యుత్ భవన్ హన్మకొండలో మంగళవారం సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి 16 సర్కిళ్ల ఎస్ఈ, డీఈ ఆపరేషన్, డీఈ టెక్నికల్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కల మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా పలు సూచనలు జారీ చేసారు. గత ఏడాది నుంచి పోల్ ల పైన ఉన్న కేబుల్ వైర్లు తొలగించమని కేబుల్ ఆపరేటర్లకు విన్నవించిన పట్టించుకోవడం లేదని, విద్యుత్ ప్రమాదాల జరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా కేబుల్ వైర్లు రిఅలైన్మెంట్ చేసుకోవాలని లేని యెడల తొలగించాలని 16 సర్కిళ్ల ఎస్.ఈ. లను ఆదేశించారు. గుత్తులుగా కేబుల్ వైర్లు ఉండటం చేత ప్రమాదాలు జరుగుతున్నాయని, మొదట ప్రజల భద్రత ముఖ్యమని పేర్కొన్నారు. చక్కగా ఒక పద్ధతి ప్రకారం కేబుల్ వైర్లు అమర్చుకోవాలని సూచించారు. లేని యెడల తొలగించాలని స్పష్టం చేశారు. అలాగే వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను సందర్శించాలని ప్రమాద భరితంగా ఉన్న లైన్ ల క్లియరెన్స్ చేపట్టాలని అన్నారు. రోజు రోజు కు విగ్రహాల ఎత్తు పెంచి విగ్రహాల తయారు చేస్తున్నారని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎత్తు గల విగ్రహాల తరలింపు సమయంలో లైన్లకు తగలకుండా లైన్ ల డిస్‌కనెక్షన్ చేయాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దుర్గ మాత పండుగ కూడా త్వరలో వస్తుంది కనుక జాగ్రత్త వహించాలని అన్నారు. వినాయక నిమజ్జన రూట్ లన్ని తనిఖీ చేపట్టాలని అన్నారు. రూట్ క్లియరెన్స్ ఉండేలా ఇప్పటినుండే సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక మండపాలు పెట్టె సభ్యులతో మాట్లాడి విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని 16 సర్కిళ్ల ఎస్.ఈ. ల కు చెప్పారు. అందరి సమన్వయంతో ఎప్పటిక్కప్పుడు జాగ్రత్తలు వివరిస్తూ పండుగలను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు.

## సీఎం జిల్లా పర్యటన వాయిదా

కొత్తగూడెం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ నెల 21వ తేదీన జరగనున్న జిల్లా పర్యటన అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప రాష్ట్రపతి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం అత్యవసరంగా ఢిల్లీ వెళ్తున్న కారణంగా జిల్లాలోని చంద్రుగొండ మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం, బహిరంగ సభ కార్యక్రమాలు వాయిదా వేయడం జరిగిందని, తదుపరి సీఎం జిల్లా పర్యటన తేదీలు త్వరలో తెలియజేయడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.